# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 24 మార్చి 2025

DIGITAL EDITION




## మాయ మాటల మరాఠీ కేసీఆర్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ఒక పెద్ద గుంట నక్కఅని ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించారు.బీజేపీ నేతలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాత్రి పూట నిద్రపోని.. ఊగిపోయే గుంట నక్క కేసీఆర్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొడుకు, కూతురు, మేనల్లుడి అభివృద్ధినే కేసీఆర్ కోరుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు.బీజేపీ నేతలు గుంట నక్కలు కాదని, రాష్ట్రాలను అభివృద్ధి చేసేందుకు కళ్లల్లో ఒత్తులేసుకుని ఎదురు చూస్తుంటారని చెప్పారు. రాష్ట్రాలను అభివృద్ధి చేసి అధికారం సాధించాలనేదే బీజేపీ లక్ష్యమన్నారు. కల్లబొల్లి కబుర్లు చెప్పి తెలంగాణ ను కేసీఆర్ పదేళ్లు పాలించారన్నారు. మాయ మాటల మరాఠీ కేసీఆర్ అని విమర్శించారు.ఇప్పుడు జనం నమ్మకపోవడంతో బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతలను గుంట నక్కలు అన్న కేసీఆర్.. తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేశారు.

## ఏప్రిల్ నుంచి 6 కేజీల సన్నబియ్యం

ప్రజా గొంతుక డెస్క్ ఈ నెల 30 నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఉగాది సందర్భంగా ఈ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు.తెలంగాణలో 84 శాతం మంది సన్నబియ్యం అందుతాయని, ఏప్రిల్ నుంచి రేషన్ కార్డు ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. సన్నబియ్యం పంపిణీతో చరిత్ర సృష్టించబోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానీ ఏప్రిల్ నుంచి 6 కేజీల సన్నబియ్యం అందిస్తాం. రాష్ట్రంలోని 84శాతం మంది ఈ బియ్యం సరఫరా చేస్తాం. ఈ నెల 30న హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల పేదలు తినకుండా అమ్ముకుంటున్నారు. ప్రాజెక్టుల కింద వరిసాగుకు నీరు అందించేందుకు వారినికోసారి సమీక్ష చేస్తున్నాం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.





## స్పీకర్ కు సుప్రీంకోర్టు నోటీసులు

ప్రజా గొంతుక డెస్క్ పిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మరోసారి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో గతంలో ఇచ్చిన నోటీసులపై ఎటువంటి స్పందన రాకపోవడంతో మరోసారి ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా ఈ నెల 25న సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయింపు కేసు విచారణ జరగనున్న సంగతి తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. ఇదే కేసులో గత విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ సెక్రటరీ, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పిటిషన్ పై ఈ నెల 22లోగా స్పందించాలని నోటీసులు ఇవ్వగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో మరోసారి నోటీసులు జారీ చేసింది

## అందరి లెక్కలు తీస్తా..!..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రాజకీయాలు ఒక రేంజ్ హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ ల మధ్య రాజకీయాలు పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న చందంలా మారాయి.ఏమాత్రం చాన్స్ దొరికిన కూడా బీఆర్ఎస్ , కాంగ్రెస్ ల మధ్య మాటలు యుద్దాలు నడుస్తున్నాయి. చాలా సందర్భాలలో నువ్వెంత.. అంటే నువ్వెంత అన్న విధంగా ఆరోపణలుగుప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం బీఆర్ఎస్ దళపతి కేసీఆర్ తాజగా.. ఫామ్ హౌస్ నుంచి మాట్లాడుతూ అభిమానుల్లో జోష్ ను నింపారు. వచ్చేది మన ప్రభుత్వమే అన్నారు. తెలంగాణలో కొంత మంది బద్మాష్ గాళ్లు తయారయ్యారని,వాళ్లను ఎదుర్కొవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎదుర్కొవాలన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ లో బీఆర్ఎస్ సన్నాహక సభలో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రాజ్య మన్నారు. ఇక్క పోలీసులు కేవలం బీఆర్ఎస్ వాళ్లను టార్గెట్ చేశారన్నారు. సోషల్ మీడియాలో ఏమన్న పోస్ట్ లుపెట్టగానే..వెంటనే అరెస్ట్ లు చేస్తున్నారన్నారు. మరీ వాళ్లకు ఇంకా వేరు కేసులు ఉన్నాయా.. లేదా బీఆర్ఎస్ వాళ్లను టార్గెట్ చేయడమే డ్యూటీనా అంటూ మండిపడ్డారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ షాకింగ్ నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్ వాహనదారులకు బిగ్ అలెర్ట్. రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇకపై ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ఐదు లేదా ఆరు సార్లు నిబంధనలు అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఆ తర్వాత వాటిని ఎప్పటికీ పునరుద్ధరించమని.. వారు తరువాత ఏవైనా వాహనాలు తీసుకుంటే వాటికి రిజిస్ట్రేషన్లు చేయమని స్పష్టం చేశారు. త్వరలోనే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని దీనికి సంబంధించిన జీవో విడుదల చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.



# చిరునవ్వు చేరగని విప్లవ యోధులకు ఘన నివాళుల్లు...

-గద్వాల జిల్లా విద్యార్థి ఉద్యమకారుల ఆధ్వర్యంలో,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23( ప్రజా గొంతుక):




గద్వాలజిల్లా కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నేడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదిస్తూ భగత్ సింగ్, రాజు గురు, సుఖిదేవ్ చేసినతిరుగుబాటు ఆనాడు ఎవదేశానికి వారి వైపు తలతిప్పి చూసేలా చేసిన విప్లవ యోధులన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు ఉప్పేరు కృష్ణ..యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి అన్నారు.. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని కూరగాయ మార్కెట్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో ఉప్పేరు కృష్ణ, ధరూర్ రవి హాజరై విప్లవ యోధులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంవారుమాట్లాడుతూభరతమాత విముక్తి కోసం భగత్ సింగ్ రాజ్ గురు సుఖుదేవ్ ముగ్గురు ఉరికొయ్యల్ని ముద్దాడారని,నా విప్లవ భావాలు ఈ సుందరమైన మాతృభూమి అంతటా వ్యాపించి యువతకు మత్తెక్కిచ్చి స్వాతంత్ర్యం కోసం, సమానత్వం కోసం, స్వేచ్ఛ కోసం బ్రిటిష్ సామ్రాజ వాదులను తరిమి కొడతాయి అంటూ బ్రిటిష్ పాలకులను హెచ్చరించిన విప్లవ యోధులన్ని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు భరణి,వీరేష్ ,అంజి ,మహేష్ ,రాకేష్, భరణి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# యువ వికాసంతో జీవితాలో వెలుగులు

యువతలో మార్పు కోసమే 'రాజీవ్ యువ వికాస పథకం'కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువత జీ వితాల్లో వెలుగులు నింపుతామని, వారిలో మార్పు తీసుకురావడానికి అధికారులు అంకితభావంతో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేల మంది పైగా ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. ఉద్యోగాలు రాని యువత వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడ టానికి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందించాలని తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో విజ యవంతంగా అమలు చేయడానికి అధికారులు చాలా నిబద్ధతతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాస పథకంలో లబ్ధిదారుడికి మంజూరి పత్రం అందజేసినప్పటి నుంచి ఎంపిక చేసుకున్న యూనిట్ ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో స్థిర పడేంత వరకు కావాల్సిన సహకారాన్ని అందిస్తూ యువత జీవన ప్ర మాణాలు పెంచే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు మార్జిన్తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం 9వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్న దని, ఈ డబ్బులతో యువత వారి కాళ్ళ మీద వారు నిలబడి తమదైన శైలిలో వ్యాపారంలో రాణించి అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వ ఆలోచన విధానాన్ని వంద శాతం అమలు చేసే విధంగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ ఈడబ్ల్యూఎస్ శాఖలను సమన్వయం చేస్తూ ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రాజీవ్ యువ వికాస్ మిషన్ ఏర్పాటు చేస్తున్నామని అయన చెప్పారు.ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 5లోగా దరఖాస్తుల స్వీ కరణ పూర్తి చేసి ఏప్రిల్ 6 నుంచి మూడు వారాల్లో మండల స్థాయిలో లబ్దిదారుల ఎంపికకు స్క్రూట్ని చేస్తారని ఆయన అన్నారు. జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు పత్రాలను అందజేస్తారని గుర్తు చేశారు. జూన్ 2 నుంచి 9 వరకు లబ్దిదారులకు సంబంధిం చిన పత్రాలను నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తారు. ఆ తర్వాత లబ్దిదారులకు వ్యాపార మెలకువలకు సంబంధించిన నైపుణ్యం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.

# అజాంజాహి మిల్లు కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్

-తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)




:ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అజాంజాహి మిల్లు కార్మికులు ఎక్కడ స్థలం కోరితే అక్కడ ఇస్తామని హామీ ఇచ్చారు.కార్మికులను నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేశారు.కార్మిక భవనం కాపాడాలని కార్మికులు తిరగని నాయకుడు లేరు.కార్మిక భవనం సర్వే నెంబర్ మార్చి గొట్టిముక్కల నరేష్ రెడ్డి అనే వ్యక్తికి అప్పగించారు.2015లో కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మార్వో ద్వారా సర్వే నెంబర్ మార్చారు.కార్మిక భవన్ కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి.వ్యవసాయ భూములను మాత్రమే మ్యుటేషన్ చేసే హక్కు ఉంటుంది.. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నెంబర్ ఉన్న భవనాన్ని మ్యుటేషన్ చేసిన ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలి.వెంటనే ఇతరులకు ఇచ్చిన కార్మిక భవన్ భూమి హక్కుల అనుమతులను రద్దు చేయాలి.. నిజనిర్ధారణ కమిటీ వేయాలి.మేడే వరకు కార్మికులకు న్యాయం చేయకుంటే.. కార్మికులంతా నిరసన తెలుపుతారు.. వ్యక్తిగతంగా భవనాన్ని నిర్మించుకుంటారు.దొంగేదొంగ అన్నట్టు అర్ధరాత్రి కార్మిక భవనాన్ని కూల్చేసి.. కొండా మురళి ప్రైవేట్ వ్యక్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టింది నిజం కాదా.. ?.. కొండా సురేఖ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్మిక భవన్ భూమిని మ్యుటేషన్ చేసింది నిజం కాదా..?ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ హయాంలోనే అజాంజాహి మిల్లు మూతపడింది.ఆనాడు 451మంది కార్మికులు ఉంటే.. 318 మందికి అన్యాయం చేసి 131 మందికి స్థలాలు ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కుడా స్థలాలను అమ్ముకున్నది నిజం కాదా..?సుప్రీంకోర్టు 131 మందికి ఇచ్చినట్టే 318 మందికి స్థలాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చింది.సుప్రీం కోర్టు సర్వే నెంబర్లతో సహా ఏ స్థలం కార్మికులకు కేటాయించాలని చెప్పిందో ఆ స్థలాన్నే ఇవ్వాలి.ఎన్నికల సందర్భంగా అజాంజాహి మిల్లు స్థలాలనే ఇస్తామని హామీ ఇచ్చి..ఇప్పుడు కార్మికులను అవమానించేలా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతున్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అజాంజాహి మిల్లు కార్మికులకు పట్టాలు ఇవ్వాలి.కార్మిక భవన్ స్థలాన్ని తిరిగి కార్మికులకు అప్పగించాలి.. మేడే వరకు సమయం ఇస్తున్నాం.. లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం.ఈ కార్యక్రమంలో అజంజాహి మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

పాపన్నపేట లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న భాజపా శ్రేణులు
ప్రజాగొంతుక( పాపన్నపేట మార్చి 23)





ఆదివారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని పాపన్నపేట మండల కేంద్రంలో బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలిచినప్పటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని త్వరితగతిగా ఎన్నో కార్యక్రమాలను పూర్తి చేశారని ఎంపీ నిధుల నుండి మండలంలోని తొమ్మిది గ్రామాలకు 45 లక్షల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేయించాలని పనులు కూడా పూర్తి కావచ్చాయని అదేవిధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయదల్చారని ఆదివారం యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని అంబులెన్సను కూడా ప్రారంభించడం చాలా ఆనందదాయకమని ఇలాంటి గొప్ప నాయకుని మెదక్ నుండి ఢిల్లీకి బహుమతిగా పంపిన మెదక్ పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు అందరికీ బిజెపి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఏడుపాయల వనదుర్గా మాత ఆశీస్సులతో రఘునందన్ రావు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ప్రజాసేవలో ముందుకు సాగాలని బిజెపి నేతలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బి.కొండ రాములు మెట్టు దుర్గాప్రసాద్ నరేష,భాగేష్ ,వడ్లభాగేష్, సత్యం ,గౌస్ పాషా ,జగదీశ్వర్, సుధాకర్ ,చంద్రన్న ,మల్లేశం, నర్సింలు ,సాయిబాబా, సాయిలు, మల్లేశం, రాజు, శ్రవణ్, చంద్రశేఖర్, చక్రపాణి, గోపాల్, పెంటయ్య మరియు వివిధ గ్రామాల కార్యకర్త మిత్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

మడిపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి...
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పాల్గొని ప్రసంగించారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమర జీవులయ్యారు. భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది. మమ్ములను చంపగలరు కానీ మా ఆశయాలను లక్ష్యాలను ఎప్పటికీ చంపలేరు అని అన్నారు. దోపిడీకి గురయ్యే ప్రతి పేద వాళ్ళకి అండగా పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అని భారత కమ్యూనిస్టు ఉద్యమ స్థాపనలో భగత్ సింగ్ సహచరులు పనిచేయడం. భారత ప్రజానీకాన్ని కులాలకు మతాలకు అతీతంగా ఐక్యం చేసి ముందుకు నడిపించడం భగత్ సింగ్ వంటి విప్లవకారుల నుండి కమ్యూనిస్టు పార్టీ ఆదర్శాలను స్వీకరించిందని తెలియజేశారు. భగత్ సింగ్ అనుచరుడని అందుకు కమ్యూనిస్టులంతా గర్వపడుతున్నారని తెలియజేశారు. నాడు బ్రిటిష్ వాళ్ల భారతీయులపై చేసిన దాడులు కంటే నేటి ప్రభుత్వాలు భారతీయులపై చేస్తున్న దాడులు పన్నుల దోపిడీ ఎక్కువయ్యాయని వాటి ఫలితంగా రైతులు కూలీలు పేద ప్రజలు అప్పులు ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలనిడిమాండ్ చేశారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఎర్రజెండా పట్టి ఉద్యమించాలి తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పట్టణ కార్యదర్శి పడకుండా మురళి పట్టణ కమిటీ సభ్యులు పల్లికంటి వెలసన్ తేలప్రోలు రాధాకృష్ణ పెంటి వెంకటరావు మల్లాచారి షేక్ సుకూర్ సాంబయ్య వెంకట్రావు టౌన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కామారెడ్డి. ఎ ఐ ఎస్ ఎఫ్. ఆధ్వర్యంలో భగత్ సింగ్. రాజ్ గురుదేవ్. సుఖుదేవ్ ల. వర్ధంతి.

కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.




అఖిల భారత విద్యార్థి సమైక్య. ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ రాజు గురుదేవ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు .ఎల్. దశరథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజు గురు సుగుదేవ్ ఆశయాలు కొనసాగిస్తామని అదేవిధంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని. భగత్ సింగ్ వర్ధంతిని జయంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు దేశ స్వతంత్రం కోసం ఇంగ్లీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరులని వారన్నారు ఒక మనిషిని మరో మనిషి దోపిడి లేని సమాజం కావాలని అందరి సమానత్వంగా బతకాలని బానిసత్వాన్ని కొనసాగించరాదని దేశ సంపదను కొల్లగొట్ట రాదని ప్రతి పౌరునికి దేశంలో స్వతంత్రంగా బ్రతికే హక్కు ఉండాలని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈరోజుకు 94 సంవత్సరాలు అవుతున్న దేశంలో తెల్లదొరలు పోయిన తర్వాత మరోసారి నల్లదొరలుగా దేశాన్ని దోచుకుంటున్నారని వారన్నారు ఇప్పటికైనా భగత్ సింగ్ కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకోదామని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ జిల్లా నాయకులు ఎల్. సంపత్ జస్వంత్ రాజు సాయి సనత్ నిరంజన్ గణేష్ రాజకుమార్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు దేవయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వ్యవసాయ పరికరాల కోసం నేడే చివరి తేదీ దరఖాస్తుచేసుకోవాలి

విలేజ్ వ్యవసాయ అధికారి శివకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



50% సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు రైతులకు అందిస్తున్నందున నేడే చివరి రోజు అర్హులైన మహిళ రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని విలేజ్ వ్యవసాయ అధికారి శివకృష్ణ అదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఒక పాస్ ఫోటో తో పాటు దరఖాస్తు ఫిలప్ చేసి వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. ఈ పథకం మహిళా రైతులకు మాత్రమే వర్తిస్తుందని, ఈ విషయాన్ని రైతులందరూ గమనించాలని అయన కోరారు.



# బిజెపిపార్టీకార్యకర్తలసమావేశం.

గద్వాల జిల్లాకి బిజెపి నూతన అధ్యక్షుడు రామాంజనేయులు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23( ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోన్ని ఎస్వీ ఈవెంట్ హాల్ లో ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాలమూరు పార్లమెంట్ సభ్యు రాలు డికే అరుణమ్మ ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి పాల్గొనఇన్నారు. గద్వాల జిల్లా కు నూతనంగా బిజెపి అధ్యక్షుడు...గా...టపాల రామాంజనేయులు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు...గా... బండల వెంకట రాములు, అక్కల రమాదేవి ,జయ లక్ష్మీలును ఘనంగా సన్మానించారు.

# డా..సర్వేశ్వర్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు...

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 23( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా దరూర్ (మం) గార్లపాడులో ఎంపి డీకే. అరుణ పర్యటన – ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ధర్మారెడ్డి కొడుకు డా..సర్వేశ్వర్ రెడ్డి విషయం తెలుసుకుని ధర్మారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి డీకే.అరుణమ్మ అనంతరం పార్టీ ముఖ్య నేతలతో కలిసి సర్వేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీ డీకే అరుణ డ్రా,,సర్వేశ్వర్ రెడ్డి మృతి బాధాకరం : ఎంపీ. డీకే. అరుమ్మ – సర్వేశ్వర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ఆకాంక్ష.

# ఆదరణ సేవ ఫౌండేషన్ ప్లేట్లు గ్లాసులు వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కీర్తిశేషులు తొండపు గోపాల రావు జ్ఞాపకార్థం సందర్భంగా ఆడుసుమిల్లి లక్ష్మి వల్లభనేని రామ సహకారంతో వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు ప్లేట్లు గ్లాసులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి లక్ష్మీ రామ లకి ప్రత్యేక ధన్యవాదాలు గోపాలరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం..

ప్రతిభా పరీక్షలు విద్యార్థుల భయాన్ని తొలగిస్తాయి...టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు..

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.




కామారెడ్డి జిల్లా కేంద్రం లోతెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కే అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ నీట్ పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళిక తో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్షల రూపాయల ప్యాకేజీని ఇంజనీరింగ్ విద్యార్థులు పొందుతున్నారని దాని కోసం సరియైన గైడెన్స్ తీసుకుని విద్యార్థులు జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పరీక్ష అంటే భయాన్ని వదిలి అనుకూల వాతావరణం పెంపొందించుకుంటే ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ప్రిన్సిపాల్ దత్తాద్రి,కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,గంప ప్రసాద్ అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్,మహేష్ నరేష్,ధర్మపురి,శేఖర్,నవీన్,శ్రీ వాణీలు పాల్గొనడం జరిగింది.

# దోమకొండ మండల కేంద్రలో ఛత్రపతి శివాజీ సేవా దళ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కామారెడ్డి /దోమకొండ ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.




స్థానిక దోమకొండ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ సేవాదళ్ ఆధ్వర్యంలో వేసవికాలం పురస్కరించుకొని ఆదివారం రోజు గ్రామపంచాయతీ సమీపంలో సేవాదళ్ అధ్యక్షులు పన్యాల బాపురెడ్డి. చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఇట్టి సందర్భంగా అధ్యక్షులు పన్యాల బాపురెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతీ యేడు వేసవికాలంలో ప్రజల దాహార్థిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు నల్లపు శ్రీనివాస్,గజవాడ శ్రీకాంత్, బొమ్మెర శ్రీనివాస్,పాలకుర్తి శేఖర్,చింతల రాజేష్,మద్దూరి భూపాల్ రెడ్డి,పన్యాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట భవనమునందు బ్రిటిష్ వారిని ముచ్చమటలు పట్టించిన విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవుల 94వ వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపినేని రామనర్సయ్య,దొండపాటి నాగేశ్వరరావు కిలారు సురేష్ బంధం శ్రీనివాసరావు పిల్లలమర్రి అప్పారావు బూర్గుల అప్పచారి బంధం వెంకటరాజ్యం ఉప్పర నవ్య గుగులోతు నరేష్, కూచిపూడి మురళి చలమల హరికిషన్ రావు చలమల అజయ్ ఉప్పర శ్రీను దొండపాటి సత్యనారాయణ చేపూరి వెంకటేశ్వర్లు తేనె వెంకటి మర్రి సాయికుమార్ గుండగాని నరేంద్ర తెల్లాకుల శ్రీనివాస్ బి గోపి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

–కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 2 వార్డ్ జి.పి.ఆర్ లేఔట్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలు పై వినతిపత్రం ఇచ్చి వినపించుకోగా అనంతరం హన్మంత్ రెడ్డి కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్,డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ,కోలన్ జీవన్ రెడ్డి ,అంబరెడ్డి, రాకేష్ రెడ్డి ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ. అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలిసిన. మాజీ సర్పంచ్.

కామారెడ్డి /రామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి.కరుణాకర్

కామారెడ్డి. జిల్లా రామారెడ్డి మండలం. పోసానిపేట తాజా మాజీ. సర్పంచ్. గీ రెడ్డి. మహేందర్ రెడ్డి. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వ కలవడం జరిగింది ఇటీవల మంత్రివర్గ తీర్మానం అసెంబ్లీ తీర్మానం 42% శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని మంత్రివర్గం తీర్మానం చేయడం అదేవిధంగా అసెంబ్లీ తీర్మానం చేయడం పార్లమెంట్లో తీర్మాని చేయాలని బిల్లు పంపియడం జరిగింది బిల్లుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారి మంత్రి మంత్రివర్గ సచారులకు అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది గీరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు





# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 23:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,చండి గ్రామములో ఇటీవల మరణించిన బనూరి చంద్ర గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా 5000 వేల రూపాయలుఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ నారా గౌడ్, గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సతీష్, బలవంత రెడ్డి, భూపాల్ రెడ్డి, కర్ణాకర్, చారి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కర్క నాగరాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఉద్యమకారుడు,ప్రముఖ అంబేద్కర్ వాది,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అద్దంకి దయాకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ఐ. యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ ఉపాధ్యక్షులు కూతడి కృష్ణా, జైభీమ్ మాల బహుజన సంగం ప్రధాన కార్యదర్శి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు



# మధిర కళాకారులకు పుట్టినిల్లు

పోతినేని సుదర్శన్.ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర కళాకారులకు పుట్టినిల్లని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు.సీతారామాంజనేయ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ఏకపాత్రాభినయ కళా పోటీలను 3 రోజులు పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మధిర ప్రాంతం కళాకారులకు పుట్టినిల్లుగా అభివృద్ధి చెంది ఎన్నో రాష్ట్రాల్లో కళా ప్రదర్శనలు చేసి బహుమతులను అందుకున్నారన్నారు. పెరుగుతున్న టెక్నాలజీలో నేటి తరానికి కళాకారుల ఆవశ్యకతను గొప్పతనాన్నిఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ ప్రాంత కళాకారులు ఎన్నో రాష్ట్రాలలో కళా ప్రదర్శనను చేసి చరిత్రను పౌరాణిక ఏకపాత్ర అభినయాలు ఇలా ఎన్నో కలలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి ప్రజలను ఇప్పించగలిగారు. ఇలా భవిష్యత్తు తరాల్లో కూడా కళాకారుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించడంతోపాటు ఆర్థికంగా కూడా ఆదుకోవాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మండల కార్యదర్శి మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ వడ్రన్నపు మధు పల్లికంటి వెలసన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల రక్షణ ప్రతి హిందువు బాధ్యత మిట్టపల్లి శ్రీనివాస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:23



దేవాలయాలను కాపాడుకోవడం హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ సామాజికవేత్త మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు. ధర్మ రక్ష ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మరియు ఫౌండేషన్ పెద్దవూర మండల అధ్యక్షులు దేగవత్ జగన్ నాయక్ అధ్యక్షతన కేకే తండా మరియు బావుసోనిబావి తండ గ్రామాల్లో నెలవైయున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా ధర్మ రక్షా ఫౌండేషన్ వారు దేవాలయాల కోసం పరితపిస్తున్న తీరు ఆదర్శనీయమని, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని శిథిలావస్థలో ఉండి, ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ప్రతి ఒక్క దేవాలయానికి తమ వంతుగా పూజా సామాగ్రి పంపిణీ చేయడం గొప్ప విషయమని, అలాగే కొంతకాలంగా నిరుపేదలకు అవసరాల నిమిత్తం మరియూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకుంటూ తమ సామాజిక బాధ్యత నెరవేరుస్తున్నారని, ఇలాగే ముందుకెళ్తూ ధర్మ రక్షా ఫౌండేషన్ దినదినాభివృద్ధి చెంది మరెన్నో కుటుంబాలకు ఆసరా అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారు కొమ్ము రాందాస్,ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాల్తి శంకర్ నాయక్, ఫౌండేషన్ సాగర్ పట్టణ అధ్యక్షులు గణేష్ తంగరాజు, సభ్యులు రమావత్ రవి నాయక్. శ్రీరాములు,శోభన్ బాబు, పాల్తి హరిలాల్ నాయక్, ధర్మ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు

# జాతీయోద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం మతసామరస్యం వర్ధిల్లాలంటూ నినదిద్దాం.

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 23 కొండమల్లేపల్లి




భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు పోరాటాల్లోకి రావాలిభారత దేశం గొప్ప మేధావిని కోల్పోయింది-%వాఖీ×%ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు,భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మేధావులను దేశం కోల్పోయిందని ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు.కొండమల్లేపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి భగత్ సింగ్ 94వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూలివిద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి బాధ్యతనుండి తప్పుకొని మోసం చేస్తున్నాయని అన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయిందని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారనివారు అన్నారు. విద్యార్థి సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మరింత పోరాటాలు చేయాలని భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవు లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాలని వారు కోరారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారతదేశంలోని విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం(%చీజూ% -2020) అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతికి విద్యార్థినిలు ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల గర్ల్స్ కన్వీనర్ పూజ,రామావత్ నందిని,మంజుల,హారిక,రూప శ్రీజ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దయాకర్

మేడిపల్లి మండలం 23 మార్చి 2025 హైదరాబాద్ న్యూస్ టుడే:( ప్రజా గొంతుక ప్రతినిధి )





. ఆదివారం రోజున తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధ్యక్షులు,ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ .నాగారి గారి ప్రీతం .జన్మదినం పురస్కరించుకొని ప్రీతం నివాసంలో జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల దయాకర్ ఆధ్వర్యంలో ప్రీతం ను కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించడం జరిగినది .ఈ సందర్భంగా ప్రీతం జన్మదిన వేడుకలు పురస్కరించుకొని దయాకర్ తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ గౌడ్ బోడుప్పల్ వాస్తవ్యులు చంటి శీను, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి కొండా సురేఖ పై అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నా

డబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

కమిషన్లు కాంట్రాక్టులతో తన అనుచరులకు రూ:113 కోట్ల పనులు ఇప్పించుకున్నారంటూ మంత్రి కొండా సురేఖ పై వస్తున్న అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్ కుమార్ తెలిపారు.బిసి వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖ పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర మంత్రివర్గంలో ఒక బీసీ మహిళ నేత మంత్రిగా ఉండడం ఓర్వ లేక కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.మరోసారి కొండా సురేఖ పై అణిచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని జన్ను షిభారాణి అనిల్ కుమార్ హెచ్చరించారు.

# .మల్దకల్ మండల ఆశ లీడర్లు ముందస్తు అరెస్ట్.

రేపు కమిషనర్ ముట్టడిలో భాగంగా...

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23( ప్రజా గొంతుక):

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో ఆశలు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలని వారి డిమాండ్ ఈ మధ్యకాలంలో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు ఉన్నంత అధికారులు మంత్రులు అనేక హామీలు ఇచ్చారు.50 లక్షల ఇన్సూరెన్స్ అట్లాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ మట్టి ఖర్చులు ప్రమోషన్స్ అనేక రకాల జీవోలు సర్కులర్లు చేయవలసి ఉంది. మరియు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశలు కోరుతూ...ఈ సమస్య పరిష్కారం కోసం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాలు నిరాసనలు వినతి పత్రాలు ఎన్నో ఇచ్చిన మా హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదు అని అంటున్నారు. ఏఎన్ఎం వారికి వేతనం పెంచి సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినా హామీలు కాలయాపన చేస్తుందని ఆశలు అన్నారు.రేపు సోమవారం హైదరాబాద్ కమిషనర్ ముట్టడిలో భాగంగా నేడు ఆశలను ముందస్తే మండలానికి చెందిన లీడర్లను మల్దకల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం ఎంతవరకు సమాజం అంటున్నారు ఆశలు. ఈ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు అని మల్దకల్ మండల్ ఆశల అధ్యక్షురాలు కాంతమ్మ, కార్యకర్త వినోద, తిమ్ములమ్మ,మాధమ్మలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.




# తెలంగాణకు గ్రామస్థాయి అధికారులు వస్తున్నారహో.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధిస్తా మని, సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తో పాటు పలువురు నాయకులు ప్రకటించినట్లుగానే మంత్రిమండలి 10,954 గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు ఆమోదం ఆమోదముద్ర వేసింది.రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే గ్రూప్ 1,2,3 ఫలితాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా గత సంవ త్సరం జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసింది. తాజాగా రేవంత్ సర్కార్ నిరుద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది.తెలంగాణలో 10,954 గ్రామ పాలన అధికారి పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికా రుల ( జిపిఓ ) పోస్టులు మంజూరు చేస్తూశనివారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జిపిఓ గా నామకరణం చేసింది. కాగా రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాల కు గ్రామ పాలన అధికారు లను నియమించాలని,రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల నిర్ణ యం తీసుకున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో పాటు వీఆర్ఓ, వీఆర్ఏలను ఇతర ప్రభు త్వ శాఖల్లో విలీనం చేసింది. మళ్లీ గ్రామ పాలన అధికారులను నియమించా లని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.



## అటవీ,దేవదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పై అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నా

-వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకొట్ల యాకూబ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



కమిషన్లు కాంట్రాక్టులతో తన అనుచరులకు రూ.113 కోట్ల పనులు ఇప్పించుకున్నారంటూ మంత్రి కొండా సురేఖ పై వస్తున్న అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ తెలిపారు.బిసి వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖ పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర మంత్రివర్గంలో ఒక బీసీ మహిళ నేత మంత్రిగా ఉండడం ఓర్వ లేక కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.మరోసారి కొండ సురేఖ పై అణిచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని కలకోట్ల యాకూబ్ హెచ్చరించారు.

# మెదక్ టు రామాయంపేటసైకిల్పైకలెక్టర్పర్యటన

స్వయంగా టికెట్ కొనుగోలు చేసి రామాయంపేట టు మెదక్ బస్సులోప్రయాణించి మహాలక్ష్మిపథకం అమలు తీరు మహిళలని అడిగి తెలుసుకున్న కలెక్టర్ దంపతులు ప్రజా గొంతుక( మెదక్ ప్రతి నిదిమార్చ్ 23)





రామాయంపేట మెదక్ బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు.. రామాయంపేట బస్టాండ్ లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరు బస్టాండ్ లో ఉన్న బెంచీలు, ఇతర వసతులను పరిశీలించారు. శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు. అనంతరం రామాయంపేట టు మెదక్ ఆర్టీసీ బస్సులో కలెక్టర్ దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గారి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని చెప్పారు అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు.. మహిళా సాధికారతి లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మి పథకం సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని , సరిపడా బస్సులు ప్రయాణికులు కేటాయించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతామని చెప్పారు. బస్టాండ్ లో తాగునీరు, పరిశుభ్రత , ప్రయాణికులకు సౌకర్యాలు బాగుగ ఉన్నాయని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని అన్నారు. మెదక్ బస్టాండ్ లో ఎక్స్ట్రా ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు, నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధి చేసే దిశగా సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళా ప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23( ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని ఎల్కూర్ గ్రామంలోనేడు బి జి ఆర్ ఫోటో స్టూడియో దగ్గర సామాజిక వేత్త ఎల్కూర్ రంగన్న భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మన దేశంలో బ్రిటిష్ పాలన వ్యవస్థ ఉన్నపుడు.. వాళ్లకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి ఆయన చేసిన త్యాగం మరవలేనిది అన్నారు. దేశ చరిత్రలో ఎంతోమంది మహానుభావులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన దాంట్లో ఈ వ్యకి కుడా ఒకరు అన్నారు.అతి చిన్న వయస్సు భగత్ సింగ్ది అయినప్పటికీ ధైర్య సాహసాలతో దేశం కోసం ప్రాణాలు ఆర్పించారు. అంత గొప్ప త్యాగం జీర్ణించుకోలేనిది అని గుర్తు చేశారు.

# నోటి దూల మాటలు ఉపసహరించుకోండి కేసీఆర్

టీడీపీనాయకులు రామనాధం.....ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి గెలిచి ముఖ్యమంత్రిగా తన ఐదేళ్ల పాలనలో చంద్రబాబు తన పదేళ్ల పాలనా కాలంలో తెలంగాణా ప్రాంతం లోను ఆంధ్రప్రాంతం లోనూ సంపదను సృష్టించిన విషయం మీకు తెలుసు అందులో టిడిపిలో వివిధ హెూదాలలో పనిచేసిన మీకు భాగస్వామ్యం ఉన్నది అది మరచి టీడీపీని నాయకులను పత్రికలను దృష్టిలో పెట్టుకొని దూషిస్తూ నిన్న ఎర్రవల్లి లోని మీ ఫాం హౌస్ లో మీ కార్యకర్తల సమావేశంలో గుంట నక్కల భాషను వాడి చేసిన వ్యాఖ్యలను టీడీపీ తీవ్రంగా ఖండిస్తున్నది ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి సవ్యంగా పాలిస్తుంది.అదేవిధంగా 2028 లో తెలంగాణా రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పరచటానికి తెలంగాణ ప్రజలు సిద్ధమవుతున్నారు నిన్నటి సమావేశాల్లో కేసీఆర్ శాశ్వతం కాదని మీరే అన్నారుగదా గతంలో మీరు మీ పార్టీయేతర పాలకులను సన్నాసులు దద్దమ్మలు తప్పుగా అన్నని కూడా అన్నారు. తిట్టటం తిట్టించు కోవటంలో ప్రజలు విసిగి పోయారని అది రాజకీయం కాదని అంటు వ్యాధి అని టీడీపీ హితవు పలుకుచున్నది అంతే గాదు టీఆర్ఎస్ పేరుమార్చి బీఆర్ఎస్ అని పెట్టి దాని శాఖలను ఇతర రాష్ట్రాలలో పెట్టించిన మీరు ఆయా రాష్ట్రాలలో వాటి సంపదలను దోచుకోవటానికా అని అనుకొనే ప్రమాదమున్నది మీరు గమనించాలి. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధ%శీ% మధిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు, పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నీడు పుల్లారావు కార్యదర్శి మాదల నరసింహారావు రాష్ట్ర నాయకురాలు మేడిపల్లి రాణి మధిర వార్డ్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు సీనియర్ నాయకులు పాశం రామనాథం మేడ వెంకటేశ్వరావు వనమా వెంకటి సట్టు వెంకటేశ్వర్లు మేడేపల్లి కిషోర్ బి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర వాస్తవ్యులు గుండ్ల సాంబయ్య ప్రమీల కుమారుడు రామకృష్ణ (అన్నయ్య వదిన ) ఇంద్రజ తమ్ముడు సూర్య కి ఇండియన్ నేవీలో జాబ్ వచ్చిన సందర్భంగా ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సూర్య కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూర్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన రాజ్ భూపాల్ గౌడ్

రాజ్ భూపాల్ గౌడ్ ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించిన బీజేపీ షాద్ నగర్ ఎస్సీ మోర్చ నాయకులు
జిల్లాలో పార్టీ బలోపేతం - స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే మా ముందున్న లక్ష్యం
యెంకనోళ్ళ వెంకటేష్ - బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రజా గొంతుక/, శంషాబాద్





ఇటీవలే బీజేపీ పార్టీ తెలంగాణలోని అన్ని జిల్లా అధ్యక్షుల మార్పులు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులుగా పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర పార్టీ నూతనంగా నియమించింది. కావున శంషాబాద్ వారీ స్వగృహంలో బీజేపీ షాద్ నగర్ ఎస్సీ మోర్చ నాయకులు, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్, మరియు షాద్ నగర్ ఎస్సీ మోర్చ టౌన్ అధ్యక్షులు గంగపురి సురేష్, ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు కొడవటి నర్సింహులు లతో కలిసి వారికి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యెంకనోళ్ళ వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రంగారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం చేస్తూ, రంగారెడ్డి జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అత్యధికంగా ప్రజాప్రతినిధులను గెలిపించుకోవాలని వారితో చర్చించడం జరిగింది. రాజ్ భూపాల్ గౌడ్, నూతనంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమించబడ్డాక, వారికి ముందున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం. అందుకు వారు షాద్ నగర్ లో పార్టీ సంస్థగత ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలని చర్చించి, త్వరలో షాద్ నగర్ వస్తానని తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని అందరినీ కలుపుకుపోవాలని చర్చించారు."ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, "రంగారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో గెలుపొందడానికి మేము కృషి చేస్తున్నాము. ప్రజల సమస్యలను పరిష్కరించడం మరియు జిల్లా అభివృద్ధికి మా పార్టీ కట్టుబడి ఉంది" అని అన్నారు. ఈ సమావేశం ద్వారా రంగారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీ యొక్క స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం మరింత ముందుకు సాగుతుందని భావిస్తున్నారు.

## బీసీ మహిళ మంత్రి కొండా సురేఖ పై అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నా

-టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):కమిషన్లు కాంట్రాక్టులతో తన అనుచరులకు రూ:113 కోట్ల పనులు ఇప్పించుకున్నారంటూ మంత్రి కొండా సురేఖ పై వస్తున్న అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కొ ఆర్డినేటర్ అడుప మహేష్ తెలిపారు.బిసి వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖ పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని రాష్ట్ర మంత్రివర్గంలో ఒక బీసీ మహిళ నేత మంత్రిగా ఉండడం ఓర్వ లేక కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.మరోసారి కొండ సురేఖ పై అణిచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని అడుప మహేష్ హెచ్చరించారు.

ప్రజా గొంతుక

సోమవారం 24 మార్చి 2025

# వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలు సురక్షితముగా ఉండాలి

ఆదివారం నాడు సైతం ప్రజా శ్రేయస్సు కొరకై భైరంపల్లి గ్రామంలో,-ప్రచారం కొనసాగిస్తున్న జిల్లా సారధి ప్రభుత్వ కళాకారుల ఆట పాట, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23( ప్రజా గొంతుక):



జిల్లా కలెక్టర్ బీ.యం. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర ఛైర్పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ఆదేశాలు మేరకు కళాకారుల అవగాహనా కార్యక్రమలురోజు రోజుకుఎండలుమండుతున్నాయినీ ప్రజలు జాగ్రత్త గా ఉండాలని తగిన జాగ్రత్తలుపాటించాలనికళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ సారథ్యంలో డి పి ఆర్ ఓ ఆరిఫుద్దిన్ అధ్యర్యంలో అలంపూర్ మండలం భైరంపల్లి గ్రామములో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలోగ్రామం లో ఎండ తీవ్రత లో జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని ప్రజలకు ఆట పాటలతో వివరించడం జరిగింది. ఆహ్లాదకరమైన గాలి కొరకు చెట్ల కింద ఉండవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు,కళాకారులు రమా దేవి. కవిత. హజరత్.కేశవులు.భూపతి.స్వామి.కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికే పదవులివ్వాలి

టీపీసీసీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు,పార్టీ పదవులు ఇవ్వాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ కోరారు.ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు కష్టపడ్డారని,తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒడిదుడుకులను,అక్రమంగా ఎన్నో కేసులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మానసికంగా,ఆర్థికంగా కార్యకర్తలు నష్టపోయారని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా నిజమైన కాంగ్రెస్ వాదులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని అడుప మహేష్ కోరారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని

# మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్, బీఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో



మీర్ పేట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్, బీఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, అమడపురం రాజు గౌడ్, నరిమల్ల శ్రీనివాస్, శివాని రెడ్డి,ఇతరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో, మీర్పేట్ ప్రాంతంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు,రాబోయే ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. మాజీ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రాంత అభివృద్ధికి తమ పూర్తి మద్దతును తెలుపుతూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్, బీఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ, “మీర్పేట్ ప్రాంత అభివృద్ధికి మేము అన్ని రకాల సహకారాన్ని అందిస్తాము. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము” అని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా మీర్పేట్ ప్రాంత అభివృద్ధి దిశగా ముందడుగు వేయడానికి అనుకూల వాతావరణం సృష్టించబడింది. ప్రజల సమస్యలను పరిష్కరించడం మరియు ప్రాంత అభివృద్ధికి సహకారం అందించడం అనేవి ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించబడ్డాయి.

# ఎంపీ రఘునందన్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు.

తెలిపిన జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకటేష్ అలియా సీఎం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,
మార్చ్ 23:



మెదక్ జిల్లా. చేగుంట మండలం, చందాయిపేట గ్రామ తాజా మాజీ వార్డ్ మెంబర్ చల్లా వెంకటేష్ దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. భవిష్యత్తు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, దేవుడు ఆశీస్సులు జిల్లా ప్రజల దీవెనలతో రఘునందన్ రావు ప్రియ శిష్యుడు,ముఖ్య అనుచరుడు చల్లా వెంకట్ అలియాస్ సీఎం ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన మురళీధర్ రెడ్డి తదితరులు ప్రజా గొంతుక/షాద్ నగర్



రంగారెడ్డి జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడుగా ఎన్నికైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన షాద్ నగర్ బీజేపీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్, లీగల్ సెల్ నాయకులు కాసోజు శివ తదితరులు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, “రంగారెడ్డి జిల్లాలో జరగబోయే ప్రతి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుకుంటున్నాము. ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలా పని చేసి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.” ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మురళీధర్ రెడ్డి, కిరణ్ గౌడ్, శేఖర్ గౌడ్, కటికల రాజు, రాఘవేందర్, శ్రీనాథ్, రాజు, అజయ్, మనోహర్, కందివనం అజయ్, శేఖర్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, “రంగారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో గెలుపొందడానికి మేము కృషి చేస్తున్నాము. ప్రజల సమస్యలను పరిష్కరించడం మరియు జిల్లా అభివృద్ధికి మా పార్టీ కట్టుబడి ఉంది” అని అన్నారు. ఈ సమావేశం ద్వారా రంగారెడ్డి జిల్లాలో బీజేపీ పార్టీ యొక్క స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం మరింత ముందుకు సాగుతుందని భావిస్తున్నారు. రాజమోని రవీందర్ గౌడ్

# శంషాబాద్ మున్సిపల్ ప్రజలందరికీ మస్కారం సకాలంలో పురపాలక పన్నులు చెల్లించాలి

శంషాబాద్ అభివృద్ధికి సహకరించాలి శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ప్రజా గొంతుక/శంషాబాద్



శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, “శంషాబాద్ మున్సిపల్ ప్రజలందరికీ మస్కారం సకాలంలో అందించడానికి మేము కృషి చేస్తున్నాము. ప్రజలు కూడా తమ పురపాలక పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారా మా ప్రయత్నాలకు సహకరించాలని కోరుకుంటున్నాము” అని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు మాట్లాడుతూ, “ప్రజల సౌకర్యం, ఆరోగ్యానికి సంబంధించిన సేవలను మెరుగుపరచడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాము. ప్రజలు కూడా తమ పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారా మా ప్రయత్నాలకు సహకరించాలని కోరుకుంటున్నాము” అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా శంషాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మరియు పురపాలక పన్నుల సకాల వసూళ్లను నిర్ధారించడానికి ప్రయత్నాలు చేస్తోందని తెలుస్తుంది.

# మెదక్ నుండి రామంపేటకు సైకిల్ పై ప్రయాణం చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మార్చి 23)



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి అకస్మకంగా తనిఖీ చేశారుమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు.. రామాయంపేట బస్టాండ్ లో శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు..లఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వము ముందుకు వస్తుందని అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు..

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికే పదవులివ్వాలి

-వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు,పార్టీ పదవులు ఇవ్వాలని వరంగల్ తూర్పు 41వ డివిజన్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ కోరారు.ఈ సందర్భంగా కలకోట్ల యాకూబ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు కష్టపడ్డారని,తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒడిదుడుకులను,అక్రమంగా ఎన్నో కేసులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మానసికంగా,ఆర్థికంగా కార్యకర్తలు నష్టపోయారని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా నిజమైన కాంగ్రెస్ వాదులను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని కలకోట్ల యాకుబ్ కోరారు.

## విద్యుత్ షాక్ ఒకరు మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 23 )



విద్యుత్ షాక్ కు గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన బట్టి బాలయ్య (57) పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కౌలు తీసుకున్న పొలం వద్ద బోరు మోటారు పని చేయకపోవడంతో దానిని రిపేర్ చేసేందుకు ఆదివారం పొలం వద్దకు వెళ్ళాడు.మోటారు స్టార్టర్ వద్ద రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## నీట మునిగి బాలుడు మృతి....

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 23)



ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేటలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన కుర్మ సాయిలు కుమారుడు దుర్గయ్య (12) శనివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.స్నానం చేసేందుకు స్థానిక రెడ్ల చెరువులోకి దిగాడు.ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.సాయంత్రం ఇంటికి రాక పోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు.ఆదివారం చెరువు వద్ద వెతుకుతుండగా దుర్గయ్య దుస్తులు కనిపించాయి.అనుమానం వచ్చి చెరువులో గాలించగా మృత దేహం లభ్యమైంది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మీకోసం మేమున్నాం టీం నిరంతరంగా సాగిస్తున్న అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం చర్ల వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 173 వ వారం కార్యక్రమంలో భాగంగాకీర్తిశేషులు నల్లూరి సూర్యనారాయణ కీ"శే నల్లూరి పుష్పావతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కీర్తిశేషులు మొయ్య సూర్యనారాయణ కీ"శే మొయ్య రాత్నాలమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులుపంపిన వితరణలతో చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ /తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 400 మందికి మిఠాయిలు,గుడ్డు,బిర్యానీలతో కూడిన ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. అలాగే ఈ అన్నదానం కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బల్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు ఆకలి కడుపుతో ఇంటికి వెల్లకూడదనే ఉద్దేశంతోనే ఈ మహోన్నతమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, గత 173 వారాలుగా సహకరిస్తూన్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నదాతల కుటుంబ సభ్యులతో పాటూ, సంస్థ సభ్యులు తమ సేవలందించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏ లను ప్రకటించాలి.

శాసనమండలి సభ్యులు అలుగుబె ల్లి నర్సిరెడ్డి. ప్రజా గొంతుక న్యూస్,(మార్చి23) సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం జిల్లా కమిటీ సమావేశాన్ని సూర్యాపేటలో జిల్లా అధ్యక్షులు ఎన్ .సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్లులను మార్చి నెల చివరినాటికి చెల్లించాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయుటకై మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసుకుని మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని ప్రతి తరగతికి 20 మంది విద్యార్థులు మరియు ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేలా ప్రధానోపాధ్యాయులు అదనంగా ఉండేలా తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలను నిర్వహించాలని ,డిటెన్షన్ విధానాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయకూడదని సూచించారు .టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్, రాములు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలని ,సర్వీస్ పర్సన్స్ ,మధ్యాహ్న భోజన కార్మికుల యొక్క పెండింగ్ బిల్లు వెంటనే మంజూరు చేయాలని సూచించారు . ఈ సందర్భంగా యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ నేత వెంకటస్వామి భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సభలను నిర్వహించి వారికి నివాళులర్పించారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్, అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అరుణభారతి, జిల్లా కోశాధికారి జి, వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు నాగేశ్వరరావు ,బి, ఆడం ,బి రమేష్, డి శ్రీనివాసాచారి ,ఎన్ వెంకటేశ్వర్లు ,ఆర్ సీనయ్య ,పి అభినవ్ ,ఆర్ శ్రీను, పి నాగేశ్వరరావు, పి కర్ణాకర్ రెడ్డి ,ఏ సీనయ్య , బి .నాగేశ్వరరావు, పి మైసయ్య డి రమేష్, డి బిక్షం ,బాబు ,వంశీ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



పట్టణంలో ఆదివారం కీ.శే.కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రంజాన్ కానుకగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వారి నివాసంలో ముస్లిం సోదరీమణులకు రంజాన్ కానుకగా ప్రతి సంవత్సరం లాగా తోఫా పంపిణీ చేసినారు ఉదయం నస్పూర్ లో ఏవి ఫంక్షన్ హాల్ లో ముస్లింలకు కూడా పంపిణీఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు , జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా ఇస్తున్నామని ముందస్తుగా ముస్లీం సోదరిమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం ముస్లిం సోదరీమణులు ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షురాలికి శాలువతో సన్మానించినారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె మార్తాన్ రన్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి23) సూర్యాపేట:



క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ వ్యాధి పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం టీబీ వ్యాధి ని అరికడదాం దేశాన్ని కాపాడుదాం అనే నినాదంతో వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎంజీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు 2కె మార్తాన్ రన్ వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యులోసిస్ బ్యాక్టీరియా వలన వ్యాధి సంక్రమిస్తుందని దీనివల్ల 5 లక్షల మంది ఇన్ఫెక్షన్స్ సోకి సంవత్సరానికి లక్ష మంది దేశవ్యాప్తంగా మరణిస్తున్నారని తెలిపారు. రెండు వారాలకు తగ్గకుండా దగ్గు, ఆయాసం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, తరచుగా జ్వరం రావడం, తగ్గినప్పుడు రక్తం కారటం, వలన ఈ వ్యాధి లక్షణాలు ఉండటం వలన క్షయ వ్యాధిగా నిర్ధారించవచ్చు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కోట్లు క్షయ వ్యాధికి సంబంధించి బడ్జెట్లో కేటాయిస్తుందని, పోషకార లోపం బారిన పడి క్షయ వ్యాధికి గురైన వారికి బ్యాంక్ ఖాతాలో 500 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. పురాతన కాలంలో ఈ వ్యాధి సంక్రమించేదని కానీ ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రాకెట్లు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానం పెరిగిన ఈ కాలంలో ప్రస్తుతం క్షయ వ్యాప్తి చెందటం బాధాకరమని అన్నారు. దేశంలో నిమిషానికి ఒకరు క్షయ వ్యాధి బారిన పడి చనిపోతున్నారని దీని నిర్మూలకు ప్రభుత్వాలు కూడా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని క్షయ వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో సి పి ఆర్ పై, గర్భాశయ క్యాన్సర్ పై, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. క్షయ వ్యాధిపై వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన ఇంగ్లీష్ మీడియం పోటీల్లో ప్రథమ బహుమతి ఏనుభాముల జడ్.పి.హెచ్.ఎస్ 3,000 రూపాయలు, ద్వితీయ బహుమతి అక్షర కాన్సెప్ట్ స్కూల్ 2000రూపాయలు, తృతీయ బహుమతి రామన్ కాన్సెప్ట్ స్కూల్, మాంటిస్సోరి స్కూల్ బహుమతులు 1,000, రూపాయలు, తెలుగు మీడియంలో ఎం ఏ ఎం జడ్పీహెచ్ఎస్ ప్రథమ బహుమతి, సూర్యాపేట జడ్పిహెచ్ఎస్ ద్వితీయ బహుమతి, సిద్ధార్థ హై స్కూల్ తృతీయ

## వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గుగులోత్ నాగేశ్వరరావు డిమాండ్....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ మండల కేంద్రంలో బోనకల్ గ్రామంలో మొక్కజొన్నల కల్లాల వద్ద తిరిగి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న బిజెపి నాయకులు .ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నరేంద్ర మోడీ ప్రభుత్వం 2225 రూపాయలు మద్దతు ధర ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతో మార్కెట్ తరుపున ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని బాధపడుతున్నారు రోజుకు ఒక రేటు పెడుతున్న తక్కువ ధరకే ఎకరానికి 40 వేల ఖర్చు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం భయంతో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వస్తుంది ఖమ్మం జిల్లాలో సుమారు పది లక్షల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వ అధికారుల అలసత్వం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు వీరపనేని అప్పారావు జిల్లా ఓబీసీ నాయకులు గంగుల నాగేశ్వరావు మండల నాయకులు అఖిల్ మరియు రైతులు పాల్గొన్నారు



## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి విరాళము అందజేసిన మెట్టు కుమార్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చ్ 23,




పటాన్ చెరువు నియోజకవర్గ రామచంద్రపురం మండల్ పరిధిలోని తెల్లపూర్ లో నిర్మించబోతున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నిర్మాణం నిమిత్తం పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన వంతు విరాళంగా 50,000 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి , వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అధ్యక్షులు శ్రీశైలం చారి , గోపాల్ చారి , ప్రకాష్ చారి , భీమ్ లింగ చారి , శ్రీరాములు చారి , జనార్దన్ చారి తదితరులు పాల్గొన్నారు.అనంతరం పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలోని మధారం గ్రామంలో ఈ నెల మార్చి 27వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్న శ్రీ మల్లన్న స్వామి వారి ఆలయ జాతర మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఈ రోజు పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. తప్పకుండా వచ్చి స్వామి వారి దర్శనం చేసుకుంటానని కార్పొరేటర్ గారు తెలియజేశారు.

# 30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఆధ్వర్యంలోపాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి షెడ్యూల్ కులాల వర్గీకరణను సాధించుకోవడానికి జరిగింది వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిన సందర్భంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సాయిపేట గ్రామంలో సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో పాలభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మరియు బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు అట్టడుగు వర్గాల వారికి చేరుతలేవు అనే ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలు గా పట్టుదలతో నడిపి వర్గీకరణను సాధించి మాదిగల మన్ననలను పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ. మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ. ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు గంగారపు చేరాల మాదిగ. సింగారపు పోశయ్య. సింగారపు ప్రసాద్.సోంపేల్లి సూరిబాబు.సోంపల్లి సుఖేందర్ సింగారపు జనార్ధన్ సోంపేల్లి రమేష్ సోంపేల్లి వేణు.తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ కామరాతి భీరప్ప నూతన దేవాలయ నిర్మాణం కోసం రూ,25,000 విరాళం అందజేసిన

శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్మండలోని – మల్కారం గ్రామంలో,శ్రీ కామరాతి భీరప్ప కురుమ సంఘం, మల్కారం లో శ్రీ కామరాతి భీరప్ప నూతన దేవాలయ నిర్మాణం కోసం దాతల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంలో, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ దేవాలయ నిర్మాణానికి రు 25,000/- రూపాయల విరాళంగా అందజేశారు.బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసం మరియు సాంప్రదాయ పరిరక్షణ కోసం దేవాలయ నిర్మాణం ఒక గొప్ప కృషి. ఈ యజ్ఞంలో నేను కూడా చిన్న సహాయం చేయడం నాకు సంతోషంగా ఉంది. భవిష్యత్తులో కూడా మా సహాయం ఉంటుందని ఆశిస్తున్నాను." అని తెలిపారు. దేవాలయ నిర్మాణం ద్వారా భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించుకునే సౌకర్యం కల్పించడం, సాంప్రదాయాన్ని కొనసాగించడం అనే లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

# ఘనంగా హైరిస్ ద స్కూల్ గ్రాడ్యుయేషన్స్ కల్చరల్ ఫెస్ట్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి23) సూర్యాపేట:




చిన్నారులు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూర్యాపేట ఎంఈఓ శేష గాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఐరీష్ ద స్కూల్ గ్రాడ్యుయేషన్స్ కల్చరల్ ఫెస్ట్ ఐదో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నారులు ఆటపాటల ద్వారా స్కూల్ కి వచ్చే విధంగా పాఠశాలలో చిన్నారులకు అనుగుణంగా ప్రత్యేక సౌకర్యాలు, ప్రదర్శన చిత్రాలు, అనేక రకాల బొమ్మలు, కల్పించడం అభినందనీయమన్నారు. తల్లి దండ్రుల తర్వాత పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఓనమాలు నేర్పుతూ ఓపికగా ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థి గా ఉంటూ అధ్యయనం చేస్తూ చిన్నారుల అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు చిన్నారులను ఆట పాటల్లో ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. కార్యక్రమంలో సత్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కోటయ్య, శ్రీ మేధా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, హెచ్ డబ్ల్యూ గిరిధర్ రెడ్డి, మెంటార్ డి ఆర్ పి శ్రీధర్, హైరీష్ ద స్కూల్ కరస్పాండెంట్ మన్నెం మురళీధర్, ప్రిన్సిపాల్ అనసూయ, టీచర్లు జ్యోతి, నవ్య, భవాని, రాధిక, ఆస్మా, సుజనా, ప్రవళిక, పాఠశాల సిబ్బంది సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎఫ్ ఐ . డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





ప్రభుత్వ ఆస్పటల్ లో ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్-డివైఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా 10మందికి పైగా కార్యకర్తలు రక్తదానం చేసినారు అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు,యువత భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలనీ,అతి చిన్న వయసులోనే దేశం కోసం ఉరికంబం ముద్దాడిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్,నేటి యువత వారి జీవిత చరిత్రను అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతో ఉంది. అదేవిధంగా యువత మాదకద్రవ్యాలకు, డ్రగ్స్ కి అలవాటు కాకుండా ప్రభుత్వం మత్తు పదార్థాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు ఇప్పటికి 13సంవత్సరాలు గా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినామనిఅన్ని దానంలో కన్నా రక్తదానం చాలా గొప్పదానీ అది ఒకరి ప్రాణాన్ని కాపాడుతుంది.రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యకరమైన ఉపయోగాలు కూడా ఎన్నో ఉన్నాయి.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని ఎస్ఎఫ్ఐ లేదా డివైఎఫ్ఐ కమిటీకి తెలియజేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మీడివెల్లి రాజ్ కుమార్,ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్,జిల్లా కమిటీ సభ్యులు జయప్రకాశ్,మహేష్, సూర్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 23 :




మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి 2007బి2008 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా సమ్మేళనానికి విచ్చేసిన అలనాటి ఉపాధ్యాయులు శ్రీనివాస్ , కిష్టయ్య, రవీందర్ చారి, బాబితా, శ్రీవాణి, అనురాధ లను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించి గురువులకు పాదాభివందనం చేశారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను,చదువు చెప్పిన గురువును, జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేము అని పూర్వ విద్యార్థులు అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వినోద్, ప్రశాంత్, మహేష్, మహేష్,సాయి బాబా, గణేష్, రాజశేఖర్, మోనిక,సుజాత, పరమేశ్వరి,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ఛత్తీస్గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో ఆదివారం పోలీసు ఉన్నతాధికారులు ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు.సీఆర్పీఎఫ్ డీఐజీ దేవేంద్ర సింగ్ నేగి, జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తదితర ఉన్నతాధికారుల ఎదుట వీరు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏఓబీ ఆంధ్ర ఒడిశా బోర్డర్ డివిజన్ పార్టీ సభ్యులు.తెలంగాణ రాష్ట్రపార్టీ కమిటీ ప్లాటు నెంబర్ 9,10 సభ్యులు గంగలూరు,పామేడు,ఇరమగుండ ఆర్పీసీ రెవల్యూషనరీ పీపుల్స్ కమిటీ సభ్యులు ఉన్నారు.లొంగిపోయిన వారిలో ఆరుగురు మావోయిస్టులకు రూ.11 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.ప్రభుత్వ పునరావాస పథకాన్ని సద్వినియోగం చేసుకొని మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకిలోకి వచ్చి కొత్త జీవితాన్ని గడపాలి అని ఈ సందర్భంగా ఎస్పీ జితేందర్ కుమార్ యాదవ్ కోరారు.ఈ సంవత్సరం ఇప్పటివరకు జిల్లాలో 107 మంది మావోయిస్టులు లొంగిపోగా,143 మందిని అరెస్ట్ చేసినట్లు,82 మంది మావోయిస్టులు వివిధ ఎన్ కౌంటర్లో మరణించినట్లుగా ఎస్పీ వెల్లడించారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 9.10 వార్డుల్లో సమస్యలపై సిపిఎం సర్వే

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 9.10 వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు దండ అరుణ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజా సమస్యలపై పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా 9.10 వార్డుల్లో సమస్యలను ఇంటింటికీ అడిగి తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా కొండూరు రోడ్డుని డబల్ రోడ్డు మద్యాంతరంగా ఆగిపోవడం జరిగింది వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.10 వార్డులో డ్రైనేజీ తో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు కావున తక్షణమే డ్రైనేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఎదురుగా డ్రైనేజీ నిర్మాణం చేయాలని అధికారులను కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ 9వ వార్డు కార్యదర్శి గుణముని ఐలయ్య పదవ వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్ నాయకులు నెలికంటి నరసింహ చికూరు ఈ దయ శ్రీను. రహీం. గుణముని రాములు గుణమును కృష్ణ. కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు.

చందయ్యపేట గ్రామ తాజా మాజీ వార్డ్ మెంబర్ సీఎం వెంకట్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 23 :



మెదక్ పార్లమెంట్ సభ్యులు, ప్రజల గొంతుక, ప్రజల మనిషి, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉండే నాయకుడు,అపార మేధావుడు నిరంతరం ప్రజల కోసం పాటుపడె వ్యక్తి తన వర్గానికే కాకుండా ఎదుటివారికి సైతం అన్యాయం జరుగుతుందంటే మనకెందుకులే అనుకునే ఈ రోజుల్లో తెల్ల వస్త్రాలపై నల్ల కోర్టును ధరించి న్యాయస్థానంలో న్యాయం కోసం నిలిచి గెలుపు కోసం అలుపెరగని పోరాటం చేసే మహనీయుడు,బహు చక్కని మాటలతో తాను నమ్ముకున్న ప్రజల గుండెల్లో ఎలలేని స్థానాన్ని దక్కించుకున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయునది. మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రఘునందన్ రావు గారి ప్రియ శిష్యుడు, ముఖ్య అనుచరుడు, నికార్సైన బీజేపీ నాయకుడు, అనునిత్యం ప్రజా సేవలో ఉండే యువ నాయకుడు, చేగుంట మండలం చందాయిపేట గ్రామ తాజా మాజీ వార్డ్ మెంబర్ సీఎం వెంకటేష్ తెలియజేయడం జరిగింది. రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను మెదక్ ఎంపీ రఘునందన్ రావు పొందాలని భగవంతుని మనసారా కోరుకుంటున్న సీఎం వెంకట్.




## జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చి 23,

ఈరోజు హైదరాబాద్ లో ఉన్న బల్దియా జిహెచ్ఎంసీ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా ఎన్నికైన అనంతరం మొదటి సమావేశంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని,కమీషనర్ ఇలంబర్తి ని మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రాపురం డివిజన్లో ఉన్న సీసీ రోడ్,మీట్ మార్కెట్,రాయసముద్రం చెరువు సుందరీకరణ,మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ కొరకు చేర్చించి వినతి పత్రం ఇచ్చిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అనంతరం స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్,కమీషనర్ ఇలంబర్తి,అధికారులతో పాల్గొని పై తెలిపిన ముఖ్యమైన ప్రధానసమస్యల గురించి చర్చించి ఘాటుగా చేర్చించిన కార్పొరేటర్.త్వరలోనే పై తెలిపిన అన్ని సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తాం అని మేయర్,కమీషనర్ గారు తెలుపడం జరిగింది.నూతనంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటీ మెంబర్స్ అందరికీ మేయర్ గారు ఘనంగా సన్మానించారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- సందర్భంగా, ఈ సంవత్సరం 2025 థీమ్ “అవును! టిబిని నిర్మూలించగలం: ప్రతిజ్ఞ, పెట్టుబడి, అమలు” గా నిర్ణయించబడింది.



ఈ థీమ్‌లోని ప్రధాన అంశాలు:ప్రతిజ్ఞ (%జశీఎఎ్%): 2023లో జరిగిన %ఖచీ% ఉన్నత స్థాయి సమావేశంలో ప్రపంచ నాయకులు టిబి నిర్మూలనకు తమ నిబద్ధతను ప్రకటించారు. ఇప్పుడు, ఆ నిబద్ధతను కార్యరూపంలోకి తీసుకురావడం ముఖ్యం.పెట్టుబడి (%×అజవర్%): టిబి నిర్మూలనకు తగిన నిధులను సమకూర్చడం అత్యంత అవసరం. పెట్టుబడులు పెంపొందించడం ద్వారా టిబి నివారణ, నిర్ధారణ, చికిత్స సేవలను అందించవచ్చు. అమలు (%ణవశ్రీఱజవతీ%): నిబద్ధతలు మరియు పెట్టుబడులను ఫలితాలుగా మార్చడం ద్వారా, టిబి బాధితులకు సమర్థవంతమైన సేవలను అందించాలి. సమాజం, పౌరసమాజం, మరియు విభిన్న రంగాల సహకారం ద్వారా ఇది సాధ్యమవుతుంది.టిబి గురించి మరిన్ని వివరాలు:వ్యాధి వ్యాప్తి: టిబి ఒక అంటువ్యాధి, ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. టిబి ఉన్న వ్యక్తి దగ్గు, తుమ్ము, లేదా ఉమ్మి చేసినప్పుడు గాలిలోకి బాక్టీరియా విడుదలవుతుంది, ఇది ఇతరులకు సంక్రమించవచ్చు.లక్షణాలు: దీర్ఘకాలిక దగ్గు (2 వారాల కంటే ఎక్కువ), జ్వరం, రాత్రి పూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, ఛాతి నొప్పి.నిర్ధారణ: కఫం పరీక్షలు, ఛాతీ ఎక్స్-రేలు, మరియు ఇతర ల్యాబ్ పరీక్షల ద్వారా టిబిని గుర్తించవచ్చు.చికిత్స: టిబి పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి. సాధారణంగా, 6 నుండి 9 నెలల పాటు యాంటీబయాటిక్స్ తీసుకోవాలి. డాక్టర్ సూచించిన విధంగా చికిత్సను పూర్తి చేయడం అత్యంత ముఖ్యము.తెలంగాణలో టిబి నిర్మూలనకు చర్యలు:తెలంగాణ ప్రభుత్వం 2025 నాటికి రాష్ట్రాన్ని టిబి-రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు, ప్రచారాలను నిర్వహిస్తోంది.ప్రజల పాత్ర:టిబి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి.టిబి రోగులు డాక్టర్ సూచించిన విధంగా పూర్తి చికిత్స పొందాలి.సమాజంలో టిబి గురించి అవగాహన పెంపొందించాలి.టిబి రోగులను వివక్ష లేకుండా ప్రోత్సహించాలి.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా, మనం అందరం కలిసికట్టుగా టిబి నిర్మూలనకు కట్టుబడి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకుందాం.డా యం.రాజీవ్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్

# ప్రమాద గర్భధారణ నివారణపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 22 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ఏ ఎన్ ఎం లకు లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ పై శిక్షణ మరియు అధిక ప్రమాద గర్భధారణ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . సమీకృతయు శిక్షణలో భాగంగా ఏఎన్ఎం లకు ఎల్ ఎం ఎస్ యాప్ పై డాక్టర్ భవాని అవగాహన కల్పించారు. ఏఎన్ఎం లను మొదటి దశలో అందించిన కార్యక్రమంలో శిక్షణ తీసుకుని క్విజ్‌లో పాల్గొని సర్టిఫికెట్లు పొందారా అని డాక్టర్ భవాని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం పై సందేహాలు లను నివృత్తి చేసి ఏఎన్ఎం కు అర్థమయ్యేలా వివరించారు. లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల రెండవ, మూడవ దశల్లోని అధిక ప్రమాద గర్భధారణ కూడా సులభంగా తెలుసుకోవచ్చని, వాటిపై క్విజ్‌లో పాల్గొని సర్టిఫికెట్లు పొందవచ్చని డాక్టర్ భవాని తెలిపారు. ఏఎన్ఎం లు సులభంగా గర్భధారణ బిడ్డ పెరుగుదల మరియు అభివృద్ధిని తెలుసుకోవడానికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి కాన్పు తేదీని అంచనా వేయడానికి మరియు కాన్పు అంచనా తేదీ , బాడీ మాస్ ఇండెక్స్, బ్లడ్ ప్రెజర్, హిమోగ్లోబిన్ స్థాయిలు మరియు గర్భిణీ స్త్రీ యొక్క పరిస్థితి (మైల్డ్, మోడరేట్, సివియర్, ఎక్లాంప్సియా) తెలుసుకోవడానికి లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.. గర్భిణీల ఆరోగ్యంపై ఏవైనా సందేహాలు ఉంటే వాట్సాప్ ద్వారా అడిగి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎల్ఎంఎస్ యాప్ ఏఎన్ఎం లకు ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కె. రాజేశ్వరి, కె. కవిత, కె. సుస్మిత ఏఎన్ఎం లు , రవి కిరణ్ (ఎం సి హెచ్ డి ఈ ఓ ), వి శ్రీనివాసరావు పీహెచ్ఎం మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .



# రాయికల్ మండల ఆర్.యం. పి, పి.యం.పి ఎన్నికలు ఏకగ్రీవం

మండల అధ్యక్షులు గా చెలిమెల మల్లేశం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం లో ఆదివారం రోజున శ్రీ పద్మశాలి సేవా సంఘ భవణ ఆవరణలో, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికల్ మండల ఆర్.యం.పి %డ% పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరుపగా అధ్యక్షులు గా చెలిమల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సామీర్, గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాయికల్ మండలం లో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి వైద్య పరంగా ఏ ఆపతి వచ్చిన అందుబాటులో వుంటూ సేవా చేస్తాను, మండల సభ్యులు మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అందరికి ధన్యవాదములు తెలుపుచున్నాను, జోనల్ కమిటీ,జిల్లా కమిటీ, డివిజన్ కమిటీ వారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి కి, వారికి పూల దండలు వేసి, శాలువాలు సత్కరించారు, పాల్గొన్న వారిలో జోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్,జోనల్ ఉపాధ్యక్షులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడాల రవీందర్, జగిత్యాల జిల్లా కోశాధికారి కంది చంద్రశేఖర్ రావు, గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల నాగరాజు, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు కట్క%శీ% శ్రీనివాస్, మండల ఆర్. యం. పి, పి. యం. పి సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా గొంతుక/జిల్లేడు చౌదరి గూడెం:



ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం అనుదినం పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, ప్రతిపక్ష పార్టీ హోదాలో పోరాడి అధికారం చేతికి వచ్చాక లక్ష్మీదేవి పల్లిని సాధించుకుని ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం లాల్పహాడ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పద్మారం శివారులో లక్ష్మీదేవి రిజర్వాయర్ విషయంలో కొంత గ్రామాలకు ఇబ్బందులు తలెత్తిన వారికి అండగా నిలబడుతూ, రిజర్వాయర్ నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం జరిగితే, షాద్నగర్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి రంగారెడ్డి మరియు పాలమూరు జిల్లాలకు సైతం తాగునీరు మరియు సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల అనుసంధానంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయడానికి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు అందరూ రాష్ట్ర నాయకత్వానికి విన్నవిస్తున్నట్లు తెలిపారు.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పార్లమెంటు ఇన్చార్జి చాలా వంశీ చందర్ రెడ్డి లాంటి వారందరూ పాలమూరు-రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం విషయంలో ఎంతో అనుభవంతో రాష్ట్ర నాయకత్వానికి సమాచారం అందిస్తున్నారని, గతంలో ఎన్నో పర్యాయాలు ఉద్యమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.చౌదరి గూడెం మండలంలో ఎక్కడైనా నష్టం వాటిల్లకుండా రిజర్వాయర్ ను నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఉమ్మడి కొందుర్గు మండల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని, 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు మరియు 250 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, మండలంలో స్పోర్ట్స్ స్టేడియం మరియు ఇండస్ట్రియల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భూమి సేకరణ జరిగిన వెంటనే కాలుష్యరాహిత ప్రాజెక్టులను తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలందరూ కార్యకర్తలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తి.

దేశభక్తికి కేరాఫ్ అడ్రస్ భగత్ సింగ్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు,
-భగత్ సింగ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలి ,మార్పుకై పోరాడాలి లెక్చరర్ గంట పరేష్ బాబు,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23( ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా కేంద్రం లో భగత్ సింగ్ రాజుగూరు సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పార్టీ జిల్లా ఆఫీస్ లో భగత్ సింగ్ చిత్ర పటానికి ముందు గా పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ చిరుప్రయంలోనే భారత మాత ముద్దు బిడ్డ విప్లవ వీరుడు షహీద్ సర్దార్ భగత్ సింగ్ దేశం కోసం ఉరి తాడును ముద్దాడి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పిం చారని,నాటి పరాయి పాలనకు దోపిడీకి వ్యతిరేకంగా నిస్వార్థంగా పోరాడిన త్యాగ ధనుడని పేర్కొన్నారు. నాడు పరాయి పాలకులు మనకు పిడనగా కొనసాగితే నేడు స్వదేశ పాలకులు పీడనకు పాల్పడుతున్నారని, భగత్ సింగ్ చరిత్రను లేకుండా చేస్తూ, ఆయనను దేశ ద్రోహిగా పేర్కొనడం దుర్మార్గం అన్నారు .భగత్ సింగ్ ఐడియాలజీ సిద్ధాంతాలు నచ్చని అధికారంలో ఉన్న కేంద్ర పార్టీ ఆయన మీద కుట్రలు పన్ని విష ప్రచారాన్ని చేయడం సిగ్గుచేటని అన్నారు. మతాలకతీతంగ భగత్ సింగ్ మానవులందరూ ఒకటే అని చెప్పితే నేడు కాదుకాదు మతాల కుంపటి పెట్టి మనుషులు వేరు వేరని చిత్రీకరిస్తున్నారని తెలిపారు. అందుకే ఆయన మార్గంలో నేడు దేశ ప్రజలు నడవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు , ఆయన ఆశయాలు ఇంకా సంపూర్ణంగా సిద్దించలేదు భగత్ సింగ్ ఆశయాలు నెరవేరే సమయం వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఏల్కూరు రంగన్న, ఎ ఐ యస్ ఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎ ఐ వై జిల్లా అధ్యక్షులు పరమేష్, మాజీ ఎ ఐ యస్ వై నాయకులు రైల్వే ఎంప్లాయ్ తిమ్మప్ప, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు తటికుంట వెంకటేష్, టిఫిఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగన్న, ఆటో రామన్న, ఏఐటీయూసీ కార్మికులు, ఎ ఐ యస్ ఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు/ఇరుగురాల ప్రశాంత్

ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు మాట్లాడుతూ వరి మొక్కజొన్న పంటలకు జరిగిన నష్టాన్ని తక్షణమే అంచన వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు తో పాటు కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్ప



శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ని, ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు ని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,ఉడత రామలింగం, బద్దుల సుధాకర్,టంగుటూరి రాములు, రొండి నరసింహ, భాస్కర్, చివర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభిస్తూ మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరి తాళ్లను ఏగతాళి చేసిన మహనీయులని అన్నారు దేశభక్తి చిన్న వయసు నుండి పుణికపుచ్చుకొని పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించిన భగత్ సింగ్ అని కొనియాడారు ప్రాణ త్యాగాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్రంలో నేటికి కూడా అందరికీ ఉచిత విద్య వైద్యం అందించకపోవడం పాలకుల పరిపాలన కారణమని అన్నారు సేవా రంగమైన రాజకీయాలను కూడా వ్యాపార రంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కుతున్నారని అన్నారు.ధరల పెరుగుదల,నిరుద్యోగం అవినీతి పెరుగుదల సమాజం ఎటువైపు వెళు తుందని అన్నారు విద్యార్థి యువత మహనీయుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని,రాజ్యాంగ ఫలాలను అందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని అన్నారు ప్రభుత్వాల మార్పు కాదు ప్రజల జీవన విధానం మారాలని అన్నారు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పోరాటాలకే పరిమితం కాకుండారక్తదాన శిబిరాలతో సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉంటుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయమోహన్, ఎస్ఐ యాదగిరి గౌడ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు గంగాదేవి సైదులు,రాగిరి కిష్టయ్య,గోషిక కరుణాకర్డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్ గుడ్డేటి సుజిత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్,సామిడి నాగరాజు రెడ్డి, మానే కుమారస్వామి, బోయ పృధ్వి,వనం విజయ్ కుమార్, జంగిలి మహేష్,బోయ నగేష్, జంగిలి సాయి,సుక్క శ్రీకాంత్,దోనూరి శ్రావణ్, సంతోష్, పాలమాకుల రాకేష్, చింతకింది సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన

## నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలము నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కంచరకుంట్ల నరసింహారెడ్డి ప్రమాదవశాత్తు గాయాలై హనుమకొండ హజార హాస్పిటల్ లో ఉండగా వారిని పరామర్శించడం జరిగినదిఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ సుకిన నాగరాజు ఎర్రల కమలాకర్ బండారు ప్రకాష్ ఈద సురేందర్ మంద అనిల్ కొలుగూరి సుమంత్ భూక్య గోపి తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

గంగిడి మనోహర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల మండల భారతీయ జనతా పార్టీ విస్తృతస్థాయి సమావేశము ఎల్లగిరి గ్రామం రీక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయమైనది. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి,నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతు రాబోయే రోజులు మునుగోడులో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి కార్యకర్తలు గెలవడం ఖాయం అని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇప్పుడు ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించడానికి 25 మార్చి నుండి గ్రామ గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వకపోగా ఇంకా కుంటి సాకులు చెబుతూ ఈ రోజు రేపు అనే విధంగా మభ్యపెడుతూ పూట గడుపుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు 6 గ్యారంటీల్లో ఆసరా పింఛన్లు 4000 ఇస్తారని చెప్పి 2500 ఇస్తున్నటువంటి వైనం అదేవిధంగా మహిళాలకు మహాలక్ష్మి పథకం 2500 రూ చదువుకునే బాల బాలికలకు స్కూటీలు ఇస్తా అన్న వ విషయం నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ,రైతు భరోసా ఇలాంటివి ఎన్నో పథకాలను ఇస్తా అని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తర్వాత మాట మార్చి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటి సాకులు చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతు ప్రజలకు న్యాయం జరిగే విధంగా బిజెపి కార్యకర్తలు ఉండాలని తెలియజేశారు అదేవిధంగా ఆందోల్ మైసమ్మ జలసాధన సమితికి ఈ సమావేశంలో రైతులకు నీరు అందించే విషయంలో మైసమ్మ కత్వ నుండి ఏడు రోజులు 2013 నాడే పాదయాత్ర చేయడం జరిగింది ప్రభుత్వం మారి ఆ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడం జరిగింది ఈ యొక్క జలసాధన సమితి కి పార్టీలకతీతంగా పని చేయడానికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా సిద్ధమని తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ చట్టం ద్వారా ఆదాయంతో పాటుగా సమయం కూడా కలిసి రావడం అదేవిధంగా ఎలక్షన్స్ కి అయ్యే ఖర్చును కూడా తగ్గించుకోవడం జరుగుతుంది అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని అదేవిధంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత దినోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూరాల బిక్షం రమణ గోని శంకర్ కడారి కల్పన కంచర్ల గోవర్ధన్ రెడ్డి పాలకూరల జంగయ్య గౌడ్ ఊడుగు యాదయ్య గౌడ్ కట్ట కృష్ణ బత్తుల జంగయ్య గౌడ్ చినుకుని మల్లేష్ కంది లక్ష్మారెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాయతి రమేష్ గౌడ్ దుర్గా కృష్ణ భారతరాజు సత్యం దిండు భాస్కర్ పబ్బు వంశీ అల్మాస్పేట గౌతమ్ బాలగోని గోవర్ధన్ నామ నరేష్ నూనె మాధవి రేవల్లి స్వప్న పొట్టబతిని బాలరత్నం ఆధార సత్తయ్య కొయ్యడి స్వామి చిలువేరు రమా శంకర్ మునుకుంట్ల వెంకటేశం శ్రీనివాస్ చారి ఫకీరు శ్రీనివాస్ రెడ్డి గుర్రం రవీందర్ ఐలయ్య యాదవ్ సత్యనారాయణ లగోని పాండు శరత్ కొలను జనార్దన్ రెడ్డి పెద్దిరెడ్డి అంజిరెడ్డి ఇస్తారు ఇమ్మడిశ్వర్ ట్రూకాలర్ రఘురాం ఇసుక సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నాళ్లు వేచిన మా కళ్లు.. ఇచ్చేను కర్పూర హారతులు..!

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అడుగడుగునా నీరాజనాలు భళా శంకరా.. అందుకో వందనాలు

ఆకాశాన్నంటిన "లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్" సంబరాలు చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు భారీ సన్మానం

కదిలిన కాంగ్రెస్ దండు - శంకరన్న పై అభిమానం మెండు..!ప్రజా గొంతుక/షాద్ నగర్





లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇన్నాళ్లు వేచిన మా కళ్ళు ఇప్పుడు ఇస్తున్నాయి నీకు హారతులు.. అందుకో శంకరా.. భళా శంకరా.. ఈరోజు కావాలి మన జాతర.. ఇన్నాళ్ళ సమస్యకు పాతర అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, మహిళలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు భారీ స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. కనివిని ఎరుగని రీతిలో ఎమ్మెల్యేకు అడుగడుగున నీరాజనాలు పలుకుతూ స్వాగతం చెప్పారు. పూల వర్షాన్ని తమ అభిమానంతో కురిపించి ఎమ్మెల్యేను ఉక్కిరిబిక్కిరి చేశారు.ఇదంతా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం చౌదరి గూడెం మండలంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలోని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో స్థానికుల సంబరాలు అంబరాన్ని తాకాయి. గత పదేళ్ళ టిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యానికి చమరగీతం పాడిన ఎమ్మెల్యే శంకరుడి కృషికి ఇన్నాళ్లు వేచిన కళ్ళు హారతులు పట్టాయి. ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మండల పార్టీ అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు, ఇతర విభాగాల కార్యకర్తలు ఘన స్వాగతం పలికిన తీరు అద్వితీయం..!లిఎమ్మెల్యే శంకర్ సందేశం:లి "లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం ఇన్నాళ్ళు పోరాడిన మా కృషి ఫలించింది. ఇది ప్రజల అభిమానం మరియు నమ్మకం ఫలితం. ఈ ప్రాజెక్టు ద్వారా షాద్ నగర్ నియోజకవర్గం మాత్రమే కాకుండా ఉమ్మడి రంగారెడ్డి మరియు పాలమూరు జిల్లాల ప్రజలకు తాగునీరు, సాగునీటి సమస్యలు పరిష్కారం కావడంతో మేము గర్విస్తున్నాము. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకరిస్తుంది."ప్రజల సందేశం: "ఎమ్మెల్యే శంకర్ మా కోసం ఇన్నాళ్ళు పోరాడారు. ఇప్పుడు మా కళ్ళు హారతులు పట్టాయి. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభం కావడంతో మా జీవితాల్లో కొత్త ఉత్సాహం ఉద్భవించింది. ఇది మా ప్రాంతానికి ఒక కొత్త ఉజ్వల భవిష్యత్తును తెస్తుందని నమ్ముతున్నాము."లికార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:లి - చలివేంద్ర పల్లి రాజు (మండల పార్టీ అధ్యక్షుడు) - స్థానిక కాంగ్రెస్ నాయకులు - మహిళా సంఘాల ప్రతినిధులు - యువజన కార్యకర్తలు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రారంభం కావడంతో ప్రజలలో ఆనంద తరంగాలు వ్యాపించాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి మరియు ప్రజల జీవన స్థితిగతుల మెరుగుదలకు దోహదపడుతుందని అందరూ ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషికి ప్రజలు అభిమాన వందనాలు అందించారు.

# భగత్ సింగ్ నేటి విద్యార్థి యువతరానికి ఆదర్శం కావాలి

పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ

ప్రజా గొంతుక మార్చి 23 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి




భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభ ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామాలలో ప్రగతిశీల యువజన సంఘం మండల కమిడి సభ్యులు తర్సం రమూర్తి.అధ్యక్షతన ఈ సభ నిర్వహించడం జరిగింది.ఈ వర్ధంతి సభలో ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం,బ్రిటిష్ ముష్కరులు అమలు చేసిన అనిచివేత,దోపిడి,దౌర్జన్యాలకు,సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్ రాజగురు,సుఖదేవులు నేటి విద్యార్థి,యువతరానికి ఆదర్శం కావాలని,భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవుల పోరాట స్ఫూర్తితో నూతన యువజన ఉద్యమాలు నిర్మించాలని మాట్లాడుతూ.. మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు,స్పార్టకస్ వంటి ఉజ్వల తారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం ప్రాణాలర్పించారని,ప్రపంచ స్థాయిలో చేగువేరా,ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండం లో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినరని భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం,లౌకికవాదం,సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు.భారతదేశన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజవాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు,మతోన్మాదం,కులతత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి,యువతరం,ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, రైతు సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు నూపా సరోజిని,రైతు సంఘం మండల నాయకులు పుప్పాల నాగేశ్వరరావు,మడకం రాజులు,కీసరి కాంతారావు గ్రామ నాయకులు చుక్క వెంకన్న,పోతుగంటి లక్ష్మయ్య,ఊటుకూరు జోగానందం,మడకం రాజు,కోటోజి ఆదిలక్ష్మి,కడారి మంగమ్మ మరియు అరుణోదయ కళాకారులు వెలకం వెంకటేష్ సోయం రాము,సోయం ఇందు,స్వయం సురేష్, అడమయ్య,రాములమ్మ,లేఖన,రేణుకా,దీపిక,కావేరి,శారద మరియు సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ప్రజా గొంతుక/శంషాబాద్ మండలంలోని కుమ్మరి బస్తీలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు మార్చి 23 నుంచి మార్చి 26 వరకు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, బీజేపి దేవాలయ కమిటీ సభ్యులు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం శంషాబాద్ మండలంలోని భక్తుల ఆరాధనకు ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయం. ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగిస్తూ, దేవుడి ఆశీర్వాదాలను అందిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమాలు, కళ్యాణం, రథోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూరంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్ భూపాల్ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తాయి. దేవాలయ కమిటీకి మేము అన్ని రకాల సహాయం అందిస్తున్నాము. బీజేపి పార్టీగా మేము ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటాము." అని పేర్కొన్నారు. బీజేపి నాయకులు మాట్లాడుతూ,రాజ్ భూపాల్ గౌడ్,నాయకత్వంలో బీజేపి పార్టీ మరింత అభివృద్ధి సాధిస్తుందని నమ్ముతున్నాము. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో మేము అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాము." అని తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, దేవుని ఆశీర్వాదాలు పొందుతున్నారు. బీజేపి నాయకులు ఈ ఉత్సవాల విజయవంతానికి సహకారం అందిస్తున్నారు.



## తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 23 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గంగిరేణి గూడెం గ్రామంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో లయన్ విజన్స్ క్లబ్ సమక్షంలో 56 మందికి ఉచితంగా కంటి పరీక్షలు మరియు అనారోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తీన్మార్ మల్లన్న టీం నియోజకవర్గ ఇంచార్జ్ కావటం రవి తెలిపారు ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సోమవారం 40 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ కు హాస్పటల్ కు తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పటివరకు సుమారు 56 మందికి ఆరోగ్య కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈ సదవకాశాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ విజన్ క్లబ్ ప్రతినిధులు తీన్మార్ మల్లన్న టీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వేబ్రిడ్జి తూకంలో మోసం

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ మార్చి 23 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడు క్రాస్ వద్ద ఉన్నటువంటి వే బ్రిడ్జి కాంటాలో మోసం జరిగిందని కామారం గ్రామానికి చెందిన తోట రాజేందర్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తన రెండెకరాల సాగులో మొక్కజొన్న పంటను అమ్మేందుకు వే బ్రిడ్జిలో తూకం వేయగా ఆరు టన్నుల మూడు కింటన్ల 30 కిలోలు రాగా రైతుకు అనుమానం వచ్చి అదే ట్రాక్టర్ ను మణికంఠ వే బ్రిడ్జిలో కాంట వేయగా 6 టన్నుల నాలుగు కింటలు 95 కిలోలు రావడంతో వే బ్రిడ్జి వద్ద రైతులు ధర్నా నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే 100 డయల్ చేయగా ఎవరు రాకపోవడంతో తక్షణమే వే బ్రిడ్జి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇలా ఒక్కొక్క ట్రాక్టర్ పై ఎన్ని క్వింటాళ్లు మోసం చేస్తున్నారు తెలియని పరిస్థితిలో రైతులను దగా చేస్తున్నారు తక్షణమే అధికారులు స్పందించి వే బ్రిడ్జిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ జీవితం స్ఫూర్తిదాయకం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:దేశం కోసం తమ ప్రాణాలను లెక్క చేయక ఉరి కొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ప్రాణత్యాగం వారి అమరత్వం స్ఫూర్తిదాయకమని మరువలేనిదని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కూల మట్టయ్య, వరికుప్పల వెంకన్నలు తెలిపారు. ఆదివారం భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఎం సిపిఐ (యు), ఏ ఐ ఎఫ్ డి వై, ఏ.ఐ ఎఫ్.డి.ఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 ఏళ్లకే బ్రిటిష్ వాళ్ళని తరిమికొట్టిన యువకిశోరాలు, గొప్ప దేశభక్తి నాయకులు అని కొనియాడారు.భగత్ సింగ్ దేశం కోసం లౌకిక రాజ్యాంగం కోసం బ్రిటిష్ వారిని ముచ్చమటలు పట్టించారని, ఉద్యమాల ద్వారా పెద్ద ఎత్తున యువ తను చైతన్యపరిచారని తెలిపారు. మన దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి జాతీయ అసెంబ్లీలో బ్రిటిష్ వాళ్లు మన దేశ ప్రజల్ని బతికే పరిస్థితి లేకుండా చేయాలని చూడడంతో బ్రిటిష్ వారి పై బాంబులు వేయటం వల్ల భగత్ సింగ్ ని జైలు పాలు చేసి 1931న ఉరి తీయటానికి పూనుకున్న బ్రిటిష్ ప్రభుత్వం,నా ప్రాణం ప్రజల కోసం దేశం కోసం అని ,ఎన్ని సార్లైనా ఉరితాడుకి వేలాడుతానని గొప్ప ఆశయంతో ఉరి కొయ్యలను ముద్దాడి ప్రాణ త్యాగం చేశారని ,అలాంటి త్యాగమూర్తుల ఆశయాలునేటి యువతరం ముందుకు తీసుకపోవలసిన అవసరం ఎంతైనా ఉందనీ అన్నారు. చిన్నతనంలోనే దేశభక్తి కమ్యూనిస్టు భావాలు కలిగిన భగత్ సింగ్ 23 ఏళ్లకే ప్రాణాల్ని కోల్పోవడము,వారితోపాటు రాజ్ గురు,సుఖదేవ్ లు కూడా ప్రాణాలు అర్పించిన వారిలో ఉన్నారనీ తెలిపారు. జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు సుఖ దేవ్ ల ప్రాణ త్యాగం తోటే ఎంతోమంది మహానుభావులు స్వతంత్ర పోరాటంలో పాల్గొని మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని బ్రిటిష్ వారి చేతుల్లో ఉండనీయమని ప్రతిజ్ఞ పూని దేశానికి స్వతంత్రం వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తూ తమ ప్రాణాలు అర్పించి ఈ దేశానికి స్వతంత్ర తెచ్చిన మహానుభావులు ఎందరో ఉన్నారని అన్నారు. నేటి యువత నేడు జరుగుతున్న అవినీతి అక్రమాలకు ఎదిరించి వారి ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు నక్క శ్రీనివాస్, ఎన్ వైభవ్ , వెంకన్న, ప్రశాంత్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం లోని ఎస్ఏంఆర్ ఏ/సీ కన్వెన్షన్ హాల్లో చండూరు మండల సింగిల్ విండో చైర్మన్ బొబ్బలి శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుల దోతీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చింతలగూడెం ఎన్నికల ఇంచార్జీ గుండెబోయిన ఐలయ్య యాదవ్,అరెగూడెం గోపనబోయిన మహేష్ యాదవ్ తది తరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లాలి

### సూర్యాపేట ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆర్టీసీ జేఏసీ నాయకులు సుంకరి శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి23) సూర్యాపేట: ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి జిల్లా కేంద్రంలో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు సుంకరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిజి ఆర్టిసీని ప్రభుత్వం లో విలీనం చేసి ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించాలని కోరారు. రద్దు చేసిన ట్రేడ్ యూనియన్ లను పునరుద్ధరించాలని, ఆర్టీసీ ఉద్యోగుల 2017 వేతన సవరణ బకాయి బిల్లును చెల్లించాలని, ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని,ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలని తెలిపారు. జి. ఏకాంబ్రం, బెల్లి నరసయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, జీ.వెంకన్న, ఎస్ వి శ్రీ వర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు, కార్మికులు పోరాటాల్లోకి రావాలి



సూర్యాపేట: విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల, వామపక్ష పార్టీల, అభ్యుదయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్94వ వర్ధంతి సందర్భంగా కుల, మత, జాతి, లింగ వివక్షతకు వ్యతిరేకంగా ప్రగతిశీల, వామపక్ష పార్టీలు, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి సద్దల చెరువు (మినీ ట్యాంక్ బండ్) బతకమ్మ సెంటర్ వరకు ప్రజా సమైక్యత ర్యాలీ, కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి భారతదేశ విముక్తి కోసం పోరాడిన యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అని అన్నారు. 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడి బ్రిటిష్ వారిని గడగడ లాడించిన పోరాట యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ కలలు కన్నా సమాజం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి బ్రిటిష్ తెల్ల దొరల నుండి విముక్తి జరిగిన ఈ దేశంలో ఉన్న బడా పెట్టుబడిదారులు ఈ దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజుకు ఒకచోట మతోన్మాదాన్ని లేపుతూ దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. విద్యారంగంలోకి మూఢత్వాన్ని చేర్పించి దేశ చరిత్రను విచ్ఛిన్నం చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర పండుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జరుగుతున్న విచ్ఛిన్నకర విధానాల పైన వామపక్షాలు, లౌకిక ప్రజాస్వామిక శక్తులు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, న్యూ డెమోక్రసీజిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, , తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, ప్రముఖ న్యాయవాది తల్ల మల్ల హస్సేన్, ప్రజా సంఘాల నాయకులు కే రంగారెడ్డి, రేపాక లింగయ్య, సోమయ్య, గోల్డ్ మెడలిస్టు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, ముప్పాని కృష్ణారెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు, ఉప్పాల వీరన్న, , మట్టిపల్లి సైదులు, , వేల్పుల వెంకన్న, నార బోయిన వెంకట్,జె నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, సింహాద్రి, జానకి రాములు, అబ్దుల్ కరీం, నల్లెడ మాధవరెడ్డి, ఆవుల నాగరాజు, అయోధ్య, నాగన్న, గోపీనాథ్, చామకూరి నరసయ్య, బుద్ధ సత్యనారాయణ, కోటయ్య, కరుణాకర్, కృష్ణ, బండి రవి, కిరణ్, గుణగంటి రవి, వినయ్, వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 23 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు శాయంపేట మాజీ ఉపసర్పంచ్ ధైనంపెల్లి సుమన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కేకు మరియు పండ్లు పంపించడం జరిగిందని సుమన్ తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు నారాయణరెడ్డి అభిమానులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అద్దంకి దయాకర్ కి శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు నాయకులు

ప్రజా గొంతుక,చౌడాపూర్:అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున వికారాబాద్ జిల్లా మాల మహానాడు కమిటీ సభ్యులు ఆదివారం రోజున అద్దంకి దయాకర్ ని హైదరాబాదు,జూబ్లీహిల్స్ లోని అయన నివాసం లో కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్,ప్రధానకార్యదర్శి ఎనికే పల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు బి. రాజు ,జిల్లా అధికార ప్రతినిధి సైదుపల్లి రాములు,జిల్లా కోశాధికారి బి. రత్నం,జిల్లా సలహాదారులు కే. అనంత రాములు,వసంత్ కుమార్,ప్రేమ్ కుమార్,సోషల్ మీడియా ఇంచార్జి ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ధూళి కట్టలు ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడుఎలిగేడు మండలం దూళికట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం ఉగాదికి ముందు నిర్వహించే పోచమ్మ బోనాలను ఆదివారం ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు 300 మంది మహిళలు నెత్తిమీద బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో పంబాల పూజార్ల మంత్రోచ్ఛరణల మధ్య ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి మా పిల్లాపాపలను పాడిపంటలను చల్లంగా చూడాలి తల్లి అని మొక్కుల్ని చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళలు ఎస్సీ కులస్తులు పాల్గొన్నారు

# టీటీడీ దేవస్థానంలో హరి రామ సంకీర్తనలో పాల్గొన్న భజన సభ్యులు.



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 23 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన శ్రీరామదాసు భజన మహిళ మండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో హరి రామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని శ్రీరామదాసు భజన మండలి జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు ప్రకటనలు తెలిపారు. సందర్భంగా రాజు మాట్లాడుతూ శ్రీరామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమాలు భజన మండలి సభ్యులు పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రామదాసు మహిళా భజన మండలి-2 బృందానికి గురువు కొంగరి లక్ష్మినారాయణ, అధ్యక్షురాలు జయ, భజన మండలి సభ్యురాలు రమ, రాధ, విమల, కవిత,సమ్మక్క, సునీత,సూరమ్మ,అరుణ, సంధ్య రాణి, బండి సదయ్యా సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం విజయవంతం




ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 23, 2025 తేదీ ఆదివారం రోజున యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తనా శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం “ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ “ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కొత్తకొండ అరుణ్ కుమార్, బొట్టు కమలాకర్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 35 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నము. ఈ కార్యక్రమంలో వరంగల్ నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, యం.జి.యం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి, బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ మహేష్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సుమ, రమేష్, శ్రీతిన్, రాకేష్, రాజు, శ్రీకాంత్, సందీప్, సుమన్, రవి కుమార్, కేతన్, నవీన్ కుమార్, విజేందర్, హరి కృష్ణ, సురేష్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేదాం



ప్రజా గొంతుక/మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా:భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి మొయినాబాద్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాయకులు పర్వతాలు పాల్గొన్నారు. కార్మికుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం మరియు వారి జీవన స్థితిగతుల మెరుగుదల కోసం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడం ఈ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యంగా ఉంది. లిసమావేశ ప్రాముఖ్యత:లి ఈ ప్రెస్ మీట్ ద్వారా, ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం రాష్ట్ర మహాసభల సిద్ధతలను సమీక్షించింది మరియు కార్మికుల హక్కులను బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలను చర్చించింది. కార్మికుల సమస్యలను ప్రభుత్వం ముందుంచడం మరియు వాటి పరిష్కారానికి ఒత్తిడి చేయడం ఈ మహాసభల ప్రధాన ఉద్దేశ్యం. లిలిఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ, “భవన నిర్మాణ కార్మికులు మన సమాజానికి మూలస్తంభాలు. వారి హక్కుల రక్షణ మరియు వారి సమస్యల పరిష్కారం కోసం మేము నిరంతరం పోరాటం చేస్తున్నాము. రాష్ట్ర మహాసభల ద్వారా మేము కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం ముందుంచడానికి ప్రణాళికలు రూపొందించాము. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరుతున్నాము.” అని తెలిపారు. లిమహాసభల ప్రధాన అంశాలు:లి . కార్మికుల కనీస వేతనాల పెంపు. . కార్మికుల భద్రత మరియు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన చర్యలు. . కార్మికులకు సామాజిక భద్రతా పథకాల అమలు. . కార్మికుల పిల్లల విద్య మరియు ఆరోగ్య సదుపాయాల కోసం ప్రత్యేక పథకాలు. . కార్మికులకు న్యాయమైన పని గంటలు మరియు సెలవుల హామీ. ఈ ప్రెస్ మీట్ ద్వారా, ఏఐటీయూసీ నాయకత్వం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి అవసరమైన సిద్ధతలను పూర్తి చేసింది. కార్మికుల హక్కుల రక్షణ మరియు వారి సమస్యల పరిష్కారం కోసం అందరూ ఒక్కటై పనిచేయాలని నాయకులు కోరారు.

# ఇస్లాం దైవభక్తికి సూచిక రంజాన్ ఇఫ్తార్ విందు

## బీఆర్ఎస్ నాయకులు కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



ప్రజా గొంతుక/షాద్ నగర్ఫరూఖ్ నగర్ ఖాజీపుర మజీద్ వద్ద మున్సిపాలిటీ 15వ వార్డు బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సాదిక్ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మరియు పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వై. రవీందర్ యాదవ్ అన్నారు:”ముస్లింలు ప్రతి యేటా అత్యంత భక్తిశ్రద్ధలతో నెలరోజుల పాటు జరుపుకునే రంజాన్ పర్వ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఇస్లాం దైవభక్తికి నిదర్శనం. తెలంగాణ గడ్డ భిన్న సంస్కృతులకు పుట్టినిల్లు. అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవనం సాగిస్తూ, కులాలకు, మతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఇక్కడి ప్రజల సంస్కృతి. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషకరం. సాదిక్ ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడం అభినందనీయం.”ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,వైస్ చైర్మన్ నటరాజ్,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, యుగంధర్, బచ్చలి నరసింహా,నాయకులు చీపిరి రవి యాదవ్, చెట్టల నరసింహా, మోబిన్ ఘోరీ, గౌస్ జానీ, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చిన్న యాదగిరి, భిక్షపతి, నవీన్ పులిజాల, పవన్ సింగ్, బిలాల్, అష్రఫ్, యూసుఫ్, పర్వేజ్, చెర్క శివ, మంగ శ్రీశైలం, అజహార్, మధు, పాండు, రాజశేఖర్, మల్లేష్, వినోద్, రియాజ్ తదితరులు.ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని, పరస్పర సౌహార్దంతో ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# భగత్ సింగ్ కళలుగన్న సమ సమాజంలో నిర్మిద్దాం,




ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి భగత్ సింగ్ , సుఖదేవ్, రాజ్ ఘురు ల 94వ వర్థంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సభను నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమరశీల స్వతంత్ర యోధుడుగా ‘ఇంక్విలాబ్’ అంటే గుర్తుకు వచ్చే పేరు షాహిద్ భగత్ సింగ్.గదర్ వీరుల స్ఫూర్తితో రాజీ, కుమ్ముక్కు, ఊగిసలాట లేని వర్గ దృక్పథంతో కూడిన ఖచ్చితమైన పోరాట వైఖరితో చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన త్యాగశీలి షహీద్ భగత్ సింగ్. రష్యా అక్టోబర్ సోషలిస్టు విప్లవ ప్రేరణతో భారత ప్రజల విముక్తి మార్గం పై స్పష్టమైన శాస్త్రీయమైన దృక్పథాన్ని అనుసరించిన సోషలిస్టు విప్లవ నాయకుడు కామ్రేడ్ భగత్ సింగ్.అసమానతలు లేని కుల మతాలు లేని భారత నవ సమాజం కోసం భగత్ సింగ్ రచనలు పదునైన మార్గదర్శకాలు.భారత చరిత్రలో యువకులకు విద్యార్థులకు అశేష పీడత ప్రజానీకానికి నిరంతరం విప్లవ ఉత్తేజ ప్రేరణ కలిగించే విప్లవ ఐకాన్ భగత్ సింగ్.1931 మార్చి 23 తారీకున బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం సోషలిస్టు విప్లవకారులైన భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు లను లాహోర్ లో ఉరితీసి నేటికీ 94 సంవత్సరాలు అవుతున్నది. బ్రిటిష్ సామ్రాజ్యవాద వలస పరిపాలనతో సహా దేశంలో జరిగే భూస్వామ్య ,పెట్టుబడిదారీ దోపిడి ని నిర్మూలించినప్పుడే అన్ని రకాల పీడనలకు అంతం పలికినప్పుడే భారత ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని దోపిడి అసమానతలు లేని సోషలిస్టు రాజ్యమే తన విప్లవ లక్ష్యమని ప్రకటించిన షాహిద్ భగత్ సింగ్ విప్లవస్ఫూర్తిని కొనసాగించడమే అమరవీరులకు నివాళు లు అర్పించడం అవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కోనూరు సతీష్ కుమార్ శివరాత్రి కుమారస్వామి ఎలకంటి కుమారస్వామి నల్లగొండ రాజ్ కుమార్ నల్లగొండ రాజు గుంశావళి సాయి కిరణ్ కునూర్ అశోక్ నాంపల్లి రాకేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కిరణ్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండల పోలీస్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్న దూలం రాకేష్ - శైలజ గార్ల కుమార్తె సుమ్యుత్రీ(సారి ఫంక్షన్)ని అశీర్వదించిన దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ కుమార్ రెడ్డి , జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్ బంధం పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదం రమేష్ , మాజి వార్డు సభ్యులు ( ఇందిరమ్మ కమిటీ)హుసేన్ పల్లి విరాట్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతుగంటి కార్తీక్ ,సతీష్ పాల్గొన్నారు



## బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్మా సహచర మిత్రుడు గోశిక గణేష్ కుమార్ అనారోగ్య పరిస్థితుల కారణంగా తోటి సహచర మిత్రులు కలిసి సహచర మిత్రునికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని బోయపల్లి కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. గత మూడు నెలలుగా అనారోగ్య కారణాలతో బాదపడుతూ ఇబ్బంది పడుతున్న సహచర మిత్రునికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతో కొంత చేయూత అందించాలనే ఉద్దేశ్యంతో కొంత ఆర్థిక సహాయం రూ. 1,10,000 సహచర మిత్రునకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతోటి సహచర మిత్రులు వరగంటి శ్రీనివాస్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి దేప రాజు గోశిక భాస్కర్ బడుగు రవికుమార్ కోణం శ్రీనివాస్ గట్టు వినోద్ కొలను కృష్ణారెడ్డి గంజి కృష్ణ కంచర్ల వెంకటరెడ్డి కంచరకుంట్ల ఉదయభాస్కర్ రెడ్డి తడకమళ్ళ శివకుమార్ మరియు గోశిక బాల నరసింహ పాల్గొన్నారు.



## నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దూలం రాకేష్ గారి కుమార్తె సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగినదిలి లిఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ దేగాం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ సుకిన నాగరాజు ఎర్రల కమలాకర్ బండారు ప్రకాష్ ఈద సురేందర్ మంద అనిల్ కొలుగూరి సుమంత్ భూక్య గోపి తదితరులు పాల్గొన్నారు



## డీకే అరుణమ్మకుశుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా వాల్మీకినాయకులు

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల. మహబూబ్,నగర్,పార్లమెంట్,సభ్యురాలు,బిజెపిజాతీయఉపాధ్యక్షురాలు డీకే అరుణని జిల్లావాల్మీకినాయకులుఆమెనివాసంలోమర్యాదపూర్వకంగాకలిసితెలంగాణవాల్మీకులసోదరుల గురించి పార్లమెంటులో ఎస్టీజాబితాలోచేర్చాలని మాట్లాడినందుకు జిల్లా వాల్మీకి సోదరుల తరఫునహృదయపూర్వకధన్యవాదాలుతెలియజేసినారు. బిజెపినూతనజిల్లాఅధ్యక్షుడిగాఎన్నికైన మాజీకౌన్సిలర్,వాల్మీకిముద్దుబిడ్డ రామాంజనేయులునుజిల్లా బిజెపిఅధ్యక్షుడిగా నియమించినందుకు డీకే అరుణమ్మ కు మన వాల్మీకులమీదఉన్నటువంటిప్రేమఅనురాగాల పట్లవాల్మీకిసోదరులమందరంశుభాకాంక్షలు తెలియజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఏనారాయణ నాయుడు (ధర్మారం)పరుషనాయుడు (షాబాద్) నిరంజన్ నాయుడు (బి వెంకన్న పల్లె) గోవర్ధన్ నాయుడు (సాతర్ల)తదితరవాల్మీకి నాయకులుపాల్గొన్నారు

## ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామకము




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామకమని రాయికల్ మండల రైతు ఐక్యవేదిక నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో అన్నదాతలను ఆపలేరని మార్చ్ 24 రోజున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రుణమాఫీ,పసుపు కు మద్దతు ధర, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి 12 గంటలకు నిద్ర ఉన్న వారి ఇళ్లలోకి వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో సమాజంలోని ప్రతి వ్యక్తికి నిరసన తెలిపే హక్కును కల్పిస్తే.. ఆ స్వేచ్ఛా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు.





## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. అదివారం రోజున క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ ప్యాలెస్ ఎల్బీనగర్ వరంగల్ లో నిర్వహించిన బిఆర్ఎస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలుతో కలిసి పాల్గొన్నారు. అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా,దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు మైనార్టీ నాయకులు,వరంగల్ తూర్పు 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ,41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్,మంద సతీష్,పోలేపాక భాస్కర్,మహమ్మద్ అజార్,మహమ్మద్ ఫకీర్,మైదం బాలు,బోల్లం సంజీవ,మహమ్మద్ షరీఫ్,మహమ్మద్ అజిజ్,గౌర్రె చేరాలు,నరేష్,41వ డివిజన్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లాపై విశ్వాసం ఉంచాలని సూచించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజా గొంతుక /శాద్ నగర్: రంజాన్ మాసం మనలో సోదర భావాన్ని పెంపొందించాల్సిన సమయమని, చెడు ఆలోచనలను దూరం చేసి అల్లాపై విశ్వాసం ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, శాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇఫ్తార్ వేడుకలో పాల్గొనడం ఆదివారం పట్టణంలోని ప్యారడైజ్ కాలనీలో ఉన్న సయ్యద్ హుస్సేని మస్జిద్ లో, ప్రముఖ రియాల్టర్ సయ్యద్ ఇబ్రహీం మరియు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, సయ్యద్ ఇబ్రహీం కు ఖర్జూర పండ్లు తినిపించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే మైనారిటీ నేతలు, ప్రముఖులకు పండ్లను అందజేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, రంజాన్ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సయ్యద్ ఇబ్రహీం (ప్రముఖ రియాల్టర్)జాకీర్ హుస్సేన్ (వ్యాపారవేత్త)మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,సయ్యద్ సాదిక్ (మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, అన్వర్, బాలరాజ్ గౌడ్, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, కృష్ణ కె కె, శేఖర్, లింగారెడ్డి, గూడ అశోక్,ఈ కార్యక్రమం సర్వమత సౌభ్రాతృత్వానికి నిదర్శనమని, రంజాన్ మాసం ప్రతి ఒక్కరికి సంతోషం, ఆనందం, శాంతి చేకూరాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు.





## ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 23 (ప్రజాగొంతుక): ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని "అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ అన్ని రకాల వైద్య సేవలతో కూడిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, నాయకులు రఘునాథ్ రెడ్డి, పాండు ముదిరాజ్,నరేందర్ బల్లా, అశోక్, రాజు,పురుషోత్తం తివారి, దినేష్ వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర, సంతులిత అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 23 (ప్రజాగొంతుక): మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, హెచ్ఏంటి స్వర్ణపూరి కాలనీలలో రూ. 1 కోటి 26 లక్షల 80 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం ,కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 3 కోట్ల 49 లక్షల 80 వేల రూపాయల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని %ాూజ% చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. 1. శ్రీ సాయి నగర్ కాలనీ లో రూ. 38.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు. 2. డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ లో రూ. 44.80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు,3. హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీ లో రూ. 44.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన లు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్తాపనలు



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 23 (ప్రజాగొంతుక): చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్, కెఎస్ఆర్ ఎనక్లేవ్ , వేముకుంట ,సత్య ఎనక్లేవ్ కాలనీలలో రూ. 2 కోట్ల 5 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు ఆదివారం కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం , కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 3 కోట్ల 49 లక్షల 80 వేల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. డివిజన్ లోని కాలనీలని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కర్షక ఆర్గానిక్ స్టోర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 23 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి డివిజన్ లోగల సెంట్రల్ పార్క్ ఫేస్ -2 లో నూతనంగా ఏర్పాటు చేసిన "కర్షాక (%శీబతీ రాతీస్త్రుఱఅఱష ఖీుఎఱశ్రీఎ ఖీుతీఎవతీ%) "ఆర్గానిక్ స్టోర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన వెలిగించి స్టోర్ ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లారెడ్డి, గంగాధర్, నాగేశ్వర రావు, శ్రీనివాస్ రావు, ప్రసాద్, వైజయంతి, నీలిమ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 23 (ప్రజాగొంతుక): చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారాంలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ నిర్వాహించిన శ్రీ గంగారాం మల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఓ.వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి, నరేందర్ బల్లా, సత్యయ్య, రాజు, శ్రావణ్ ముదిరాజ్, మల్లేష్, మహేష్, సాయి కిషోర్, శివ, కంది రాము ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆదివారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం ముందు భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.కొడవటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు నన్ను చంపవచ్చు కానీ నా ఆలోచనలు చంపలేరు వారు నా శరీరాన్ని నలిపి వేయగలరు కానీ నా ఆత్మను నలిపివేయలేరు అంటూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన భగత్ సింగ్ ఈ భగత్సింగ్ పేరు వింటే చాలు భారతీయ లలో నరాల్లో నెత్తురు ఉడుకుతుందని గర్వంతో గుండె ఉప్పొంగుతుందని ఆయన ఆలోచనలు ఆశయాలు ఆవేశం ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకమని అట్లాంటి గొప్ప విప్లవకారుడు గా స్వతంత్ర సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు దేశమాత విముక్తి కోసం విజయము వీర మరణము అంటూ యువతను ఉత్తేజపరిచి రాజులేని పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడని మనోధర్యం కోల్పోకుండా మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని అలాంటి మహనీయుని ఆశయాలు ఇప్పుడున్న యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామగల అశోక్, కర్రే రాములు ,గంధ మల్ల కృష్ణయ్య, బావనపల్లి సంపూర్ణ, కర్రె మమత ,కొమ్ము శిరీష ,గంగర బోయిన బుచ్చమ్మ ,ఎర్ర మమత, లతకుమారి ,కడప లక్ష్మి కొలువురు శ్రీలత ,జంగిటి లక్ష్మి ,హైమ సాయిబాబు, స్వామి , మిన్నలాపురం ఎల్లయ్య నీల ఉప్పలయ్య నీల మణెమ్మ నర్సింలు విజయ గట్టమ్మ సౌందర్య ఎం రమేష్ సులోచన తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 23 (ప్రజాగొంతుక): బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ఆత్మ త్యాగాలు అజరామరమని కామ్రేడ్ మైదం శెట్టి రమేష్ అన్నారు.మియాపూర్ డివిజన్ లో ముజఫర్ అహమ్మద్ నగర్ లో ఎంసిపిఐ (యు), ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఏఐఎఫ్ డి వై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ డి మధు సూదన్ అధ్యక్షతన ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. విప్లవం వర్ధిల్లాలి సామ్రాజ్యవాదం నశించాలని ఇంగ్లాండ్ పార్లమెంటులో భగత్ సింగ్ తో పాటు రాజగురువు సుఖదేవులు నినాదాలు చేశారని పేర్కొన్నారు.భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని అన్నారు.అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని,పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వి అనిత, ఏ ఐ ఎఫ్ డి వై నాయకులు, యం డి సుల్తానా బేగం, డి శ్రీనివాసులు, మియాపూర్ డివిజన్ నాయకులు, డి నర్సింహా, యం డి రజియా బేగం, ఎ ఐ ఎఫ్ డి ఎస్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్, విద్యార్థి సంఘం నాయకులు హరి నాద్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారంతా తమ జ్ఞాపకాలను, గత స్నేహ బంధాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం కష్టపడి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## ప్రజాసేవయే వాస్విక్ ఫౌండేషన్ లక్ష్యం...

### చలివేంద్రం ప్రారంభించిన సీఐ ఎం అబ్బయ్య



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రం బస్టాండ్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చడానికి సీఐ అబ్బయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యలను తీరుస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వాస్విక్ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల రమేష్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు




## ట్రాన్స్ఫార్మలను దొంగల నుండి కాపాడం కోసం యాంటీ తెఫ్ట్ బొల్ట్స్ ఫిట్టింగ్...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంగత 20 రోజుల్లో జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామం లో ఆరు 25 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను దొంగలు ఎత్తుకుపోయారు.దొంగల బారి నుండి ట్రాన్స్ఫార్మర్లను కాపాడుకోవడం కోసం 16 కె వి ఏ మరియు 25 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లకు యాంటీ తెఫ్ట్ బోల్ట్స్ ని విద్యుత్ శాఖ తరపున ఏఈ రాజుకుమర్ ఆధ్వర్యములో బిగించడం మొదలుపెట్టారు. లైన్మెన్ రాములు, మహేష్ ఏ ఎల్ ఎం, విలాసర్, కరుణాకర్ ఏరియాలలో ఫిట్టింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానితులు కనిపిస్తే విద్యుత్ శాఖ వారికి గాని, పోలీస్ శాఖ వారు గానీ సమాచారం అందజేయాలని కోరారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించిన..పోత్కపల్లి ఎస్సై , దీకొండ రమేశ్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి తమ మొబైల్ ఫోన్ ను ఓదెల మల్లికార్జున టెంపుల్ నుండి ఓదెల గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో పోగొట్టుకున్నాడు అతని ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఈమెయి నెంబర్లను సెయిర్ పోర్టల్ ద్వారా %ఞఞఞ.ఎవఱతీ.గ్రశీఙ.ఱఅ% వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయగా సెయిర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్ట్ డ్రేస్ట్ లోకి వెళ్లి వారి మొబైల్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను ఎస్ ఐ దీకొండ రమేష్ రికవరీ చేసి సెల్ ఫోన్ ను ఆదివారం ఎస్ఐ పోలీసు స్టేషన్ నందు బాధితునికి అప్పగించారు, మొబైల్ విలువ సుమారు రూ.18,000/- ఉంటుందని తెలిపారు, ఈ సందర్భంగా ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ.. ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సెయిర్ పోర్టల్ ద్వారా నెంబర్ ను %ఞఞఞ.ఎవఱతీ.గ్రశీఙ.ఱఅ% వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సెయిర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.





## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి..

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన పెద్దపల్లి ప్రాంత ముస్లిం సోదరులకు స్థానిక పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి చదువు, ఉద్యోగాలలో పురోగతిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రానున్న రోజుల్లో యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం పవిత్ర రంజాన్ పురస్కరించుకొని స్థానిక ఎంబీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగిందని నియోజకవర్గంలో ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, నేను ఎమ్మెల్యే గా గెలుపొందినపట్టినుండి పెద్దపల్లి పట్టణంలో ముస్లింల స్మశాన వాటికకు (ఖబ్రిస్తాన్) పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ సమీపంలో రెండు ఎకరాల స్థలం కేటాయించి దాని అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని, పేద ముస్లిం సోదరుల కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ముస్లిం యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం....





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం కొన్నే గ్రామ కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కురుమ సంఘం పెద్దలు, కొన్నే గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటానికి ఊతమందిస్తూ బుల్లెట్ల తూటలకు నేలకొరిగిన తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని ఆయన అందించిన పోరాట జ్వాల తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషిస్తూ, నిజాం నిరంకుషత్వానికి, దొరలు, దేశ్ముఖ్లా పాలనకు, చరమగీతం పాడిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కురుమ కుల ఐక్యత వర్ధిల్లాలని, దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు చేవెళ్ల సంపత్, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె నరసింహ ,బచ్చన్నపేట మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య , చేవెళ్లి మధు, జయ మల్లేష్, చౌదరి పెల్లి శేఖర్ ,బండ చంద్రమౌళి ,మేకల మల్లేశం, బెజవాడి సిద్ధులు, ఐలయ్య, శీను, నరసయ్య ,చంద్రయ్య ,రాజు, సురేష్ ,సతీష్ ,రమేష్ ,మహేష్, సంపత్ ,సిద్ది రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.







## మహిళా టైలర్స్ కు ప్రత్యేక శిక్షణ
## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్ కుట్టడం కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ తో అదనపు నిధులతో జిల్లాలో గుర్తించబడిన 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం మార్చి 22 నుండి 31 వరకు సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల శ్రీరాంపూర్ ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ రూరల్ %ఽ% అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివారహ టైలరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ %ఽ% అర్బన్ , ఎన్టీపీసీ, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికీ ట్రెయింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ను డిఆర్డివో పరిశీలించారు.

## ఆన్లైన్ గేమ్స్ తో జీవితాలను నాశనం చేసుకోవద్దు...
### - ఎస్సై దీకొండ రమేష్




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో యువకులు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పెట్టి తమ జీవితాలను నాశనం చేసుకోవద్ద అని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,, మండలంలో కొంతమంది యువకులు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ తో మరియు ఆన్లైన్ గేమ్స్ తో నష్టపోవద్దని అలాంటి వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ దీకొండ, రమేష్ హెచ్చరించారు.



## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 23 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ప్రొఫెసర్ భాగవతుల సేతురాం ఆధ్వర్యం లో ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు "భాగవతుల రామ కోటయ్య " శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను నిర్వహించారు. అడుగులు, కౌతం, నమశ్శివాయతేయ్, రామాయణ శబ్దం, జనుత శబ్దం, యనగా మనసు, జయలక్ష్మి, కొమ్ముర్రో, తరంగం, భామాకలాపం అంశాలను లక్ష్మి భావన, శ్రీకృతి, ధన్యశ్రీ, శివాంజలి,శృతి, అన్విక, వైష్ణవి, చార్వి మొదలైన వారు ప్రదర్శించి నృత్యరూపణ చేసారు. నట్టువాంగం ప్రొఫెసర్ భాగవతుల సేతురాం, సాయి మోహిత్ రామ్, గాత్ర సహకారం శ్రీ మంథా శ్రీనివాస్, మృదంగం నాగేశ్వర్ రావు, వయోలిన్ అనిల్ కుమార్ సహకరించారు.



బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్